# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




## 'నాన్నా.. నువ్వు అరుదైన రత్నానివి'

కమల్‌హాసన్‌కు శుభాకాంక్షలు చెప్పిన శ్రుతిహాసన్

కమల్‌హాసన్‌కు శ్రుతి హాసన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కమల్‌హాసన్ 70వ పుట్టినరోజు సందర్భంగా శ్రుతి హాసన్ విషెస్ చెప్పారు. తండ్రికి శుభాకాంక్షలు చెబుతూ ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు.

...సినిమాలో


తెలంగాణ ఎడిటర్: విప్పల చంద్రశేఖర్ | శుక్రవారం 8-11-2024 | పేజీలు: 8 | వెల : అమూల్యం




6

జెట్ ఎయిర్‌వేస్ కథ ముగిసినట్లే.. లిక్విడేషన్‌కు సుప్రీంకోర్టు ఆదేశం జెట్ ఎయిర్‌వేస్ కథ ముగిసింది. దివాలా పరిష్కార ప్రక్రియ ప్రయత్నాలు విఫలమైన నేపథ్యంలో లిక్విడేషన్‌కు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దేశీయ విమానయాన సంస్థ జెట్ ఎయిర్‌వేస్‌కు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆర్థికంగా కుదేలైన ఈ విమానయాన సంస్థ లిక్విడేషన్ ప్రక్రియకు గురువారం ఆదేశాలు జారీ చేసింది.



6

స్వల్పంగా పెరిగిన ధరలు.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. బంగారం , వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? బుధవారంతో పోల్చుకుంటే గురువారం నుంచి బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. ఇటీవల క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు బుధవారం మాత్రం స్వల్పంగా పెరిగాయి.



8

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆడేందుకు టీమిండియా పాకిస్తాన్‌కు వెళ్తుందా? లేదా? అన్న అంశంపై వచ్చే వారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ భారత జట్టు దాయాది దేశానికి వెళ్లకుంటే.. ఏం చేయాలన్న విషయంపై కూడా అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.



2

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నిరంగాల్లో రోల్ మోడల్ గా నిలుస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి నిరంతరం పట్టుదలతో కృషి చేస్తున్నారని చెప్పారు.

# మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర



## 2.5 కిలో మీటర్ల పాదయాత్ర చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించనున్న మూసీ పాదయాత్రకు అధికార యంత్రాంగంతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా ముందుగా ఉదయం 9 గంటలకు బేగంపేట్ నుంచి హెలికాప్టర్ లో యాదగిరిగుట్టకు బయలుదేరుతారు. 10 గంటలకు లక్ష్మీ నరసింహస్వామి దర్శనం, పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. 11.30 కు యాదగిరి గుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ, ఆలయ అభివృద్ధి కార్యకలాపాలపై సమీక్ష నిర్వహిస్తారు. 1.30 కు రోడ్డు మార్గంలో సంగెం వెళతారు. సంగెం నుంచి మూసీ నది పునరుజ్జీవన సంకల్ప పాదయాత్ర ప్రారంభిస్తారు. ఇక్కడ మూసీ నది భీమలింగం ఆనకట్ట వద్ద నదిలో ఉన్న భీమలింగేశ్వరుడికి రేవంత్ రెడ్డి పూజలు చేస్తారు. రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారు. సంగెం నుంచి మూసీ పాదయాత్ర ప్రారంభించి, మూసీ నది కుడి ఒడ్డున భీమలింగం నుంచి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట మీదుగా సంగెం నాగిరెడ్డిపల్లి రోడ్డు వరకు దాదాపు 2.5 కిలో మీటర్ల పాదయాత్ర చేస్తారు. అక్కడే యాత్రను ఉద్దేశించి మూసీ పునరుజ్జీవ సంకల్ప రథంపై నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు.





## ప్రజాసేవకు ఎన్ఆర్ఐలు ముందుకు రావడం అభినందనీయం

### డీఆర్ఆర్ కేర్ యూట్యూబ్ లోగోను ఆవిష్కరించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ఆరోగ్య పరిరక్షణకు ప్రజల్లో మరింత చైతన్యం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించే క్రమంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే విధంగా కార్యక్రమం చేపట్టడం ఎంతైనా (మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ హయంలో అభివృద్ధికి పెద్దపీట

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ.8.90 కోట్ల పలు పనులకు శంకుస్థాపన

2

# హామీల అమలులో చతికిలపడ్డ కాంగ్రెస్?

- కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో జీతాలిచ్చే పరిస్థితి లేదు
- అప్పులూ పుట్టడం లేదు
- ప్రభుత్వ విధానాకు వ్యతిరేకంగా ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పోరాడదాం
- సంస్థాగత ఎన్నికల స్టేట్ లెవల్ వర్క్‌షాప్ 2024 కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ దోపిడీ విధానాన్ని ప్రజలు అరికట్టి, కాంగ్రెస్‌కు పట్టం కట్టబెడితే అధికారంలోకి వచ్చి యేడాది కాలం గడుస్తున్నా ఇచ్చిన ఏ ఒక్క గ్యారంటీని, హామీని నిలబెట్టుకోలేక చతికిలపడిరదని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేదన్నారు. అప్పు పుట్టడం లేదన్నారు. ఆ రాష్ట్రాల్లో కూడా మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు చుక్కలు చూపెడుతుందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. పొయ్యి మీద నుంచి పెనంపై పడ్డట్టు తెలంగాణ ప్రజల పరిస్థితి ఉందన్నారు. ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు, (మిగతా 2వ పేజీలో)

కేసీఆర్ హయాంలో రూ. 7 లక్షల కోట్లు అప్పులు చేస్తే, కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏ భూములను తాకట్టు పెట్టి అప్పు తీసుకోవాలనే చూస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ తరువాత బీజేపీ వైపు ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం బీజేపీ సంస్థాగత వ్యవస్థ ఉపిరిలాంటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ, మండల, జిల్లా కమిటీలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవైపు సంస్థాగతంగా ముందుకు వెళుతూనే ప్రజల గ్యారంటీలు, హామీల వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, పోరాటలు, ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



## త్వరలోనే ఆటమ్ బాంబ్ పేలబోతోంది

### మరోసారి మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

2

# జైలుకెళ్లడానికి సిద్ధం

యోగా చేసి బయటకు వస్తా!

### రేవంత్ ఉడుత ఊపులకు భయపడ

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

*జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. తనను జైల్లో పెట్టి సీఎం రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందుతానంటే అందు కు రెడీగా ఉన్నానని, రెండు మూడు నెలలు జైల్లో ఉంటే ఏమవుతుందని,మంచిగా యోగా చేసుకుని బయటకు వస్తానని అన్నారు. బీఆర్ ఎస్ హయాంలో నిర్వహించిన ఫార్ములా వన్ రేసింగ్ వ్యవహారంలో ఆరోపణలు వెల్లువెత్తాయి.*

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

నాటి ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మెడకు ఉచ్చు బిగుస్తోందంటూ రాజకీయ వర్గాల్లో వాడి వేడి చర్చ జరుగుతున్న నేపథ్యంలో గురువారం తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ ఎమ్మెల్యేల మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. తాను జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. అనంతరం తాను పాదయా త్ర చేసేందుకు సిద్ధమవుతానని పేర్కొన్నారు. అయితే టార్గెట్ కేటీఆర్‌పై కాదు.. ప్రజా సమస్యలపై పెట్టాలంటూ హితవు (మిగతా 2వ పేజీలో)



# రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- కోట్లాడి తెచ్చుకున్నదే ఉద్యోగాల సాధన కోసం
- యూపీఎస్సీ మెయిన్స్‌కు ఎంపకైన వారికి రూ.లక్ష ప్రోత్సాహకం
- సివిల్స్‌కు మనవాళ్లు ఎక్కువ మంది ఎంపికైతే రాష్టానికి ప్రయోజనం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ఎన్నికల ముందు ప్రకటించినట్లుగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో రావ్స్ అకడామీ సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ ఈ రాష్ట్రం కోట్లాడి తెచ్చుకున్నదే ఉద్యోగాల సాధన కోసం అని అన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 50 ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని తరహాలో ఉద్యోగాల భర్తీకి ప్రతి ఏటా వార్షిక క్యాలెంటర్ విడుదల చేస్తున్నామని



చెప్పారు. ఏ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తామో ముందే తెలియజేస్తున్నామని ఆపనిలో భాగంగా ఇప్పటికే గ్రూప్%-%1 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని గ్రూప్-2 పరీక్షలు నిర్వహించబోతున్నామని వెల్లడిరచారు. ప్రశ్నాపత్రాల లీకేజీ, ఇతర ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో విజయవంతంగా ఉద్యోగాల భర్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేదస్సు ఉన్నప్పటికి నిరుపేదలు, మధ్యతరగతి వర్గాల వారు వారు ఆర్థిక ఇబ్బందులతో యుపీఎస్సీ పరీక్షలను (మిగతా 2వ పేజీలో)

ప్రజాభూమి

# దేశానికే తెలంగాణ రోల్ మోడల్

## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అగ్రగామిగా తెలంగాణ

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నిరంగాల్లో రోల్ మోడల్ గా నిలుస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి నిరంతరం పట్టుదలతో కృషి చేస్తున్నారని చెప్పారు.

గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలకులు అప్పుల కుప్పగా మార్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు రైతుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా క్రీడారంగం మరింత మెరుగుపరిచేందుకు స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కమ్ముకున్న చీకట్లను పారద్రోలి రాష్ట్రంలో వెలుగులు నింపుతున్న మహనీయుడు రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో గత 10 ఏళ్లలో కేవలం 12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసిందని విమర్శించారు. అన్నివర్గాల ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఎనిమిది నెలల కాలంలోనే 22 లక్షల 22,000 మందికి రుణ మాఫీ చేశారని తెలిపారు. దీంతో వ్యవసాయాన్ని రైతులు పండుగలా చేసు కుంటున్నారని చెప్పారు. రైతులు రాజులుగా బతుకుతున్నారని, ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషివల్ల సాధ్యమైందని పేర్కొన్నారు. కేవలం 25 రోజుల్లోనే 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగలేదని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ప్రజాసేవలోనే నిమగ్నం కావాలని, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథాన ముందుకు తీసుకెళ్లాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వెలిచాల రాజేందర్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజాసేవకు ఎన్ఆర్ఐలు ముందుకు రావడం అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)



అభినందనీయమన్నారు. బుధవారం రాత్రి హైటెక్ సిటీలోని కోహినూర్ క్లబ్‌లో ఇండియన్ అమెరికన్ మెడికల్ ఫౌండేషన్ కి చెందిన డీఆర్ఆర్ కేర్ యూట్యూట్ ఛానెల్ లోగోను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ విదేశాల్లో స్థిరపడిన ప్రవాస భారతీయులు మన దేశంలో స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుకు రావడం స్ఫూర్తిదాయకమన్నారు. విదేశాల్లో వైద్య వృత్తిలో రాణిస్తూ తాను సంపాదించిన ఆదాయంలో కొంత భాగం ప్రజా సేవకు అంకితం చేయడం గొప్ప విషయమన్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ నీరెళ్ళ దామోదర్ మాట్లాడుతూ.. పేద కుటుంబంలో పుట్టిన తాను తన తల్లి కలను నెరవేర్చేందుకు ఎంబీబీఎస్ పూర్తి చేసి ...వైద్య వృత్తిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చినట్లు చెప్పారు. ఫౌండేషన్ ద్వారా మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. కాగా వ్యాధులు రాకుండా ముందుగానే టెస్ట్ లు చేయించుకోవడం వల్ల ...వాటిని గుర్తించి చికిత్స తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీఎస్సీ మాజీ సభ్యులు జీఎస్‌సీతారామరాజు, పలువురు వైద్యులు , వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హయంలో అభివృద్ధికి పెద్దపీట

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### రూ.8.90 కోట్ల పలు పనులకు శంకుస్థాపన

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ క్రమంలోనే గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామన్నారు. గురువారం ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి 8 కోట్ల 90 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధిర నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలంలో పర్యటించిన భట్టి సీ.ఆర్.ఆర్. నిధులు అంచనా వ్యయం రూ. 5.40 కోట్లతో చేపట్టిన నాగులవంచ తిర్లాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి చింతకాని వయా తుమ్మలచెరువు బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగులవంచ నుండి తిమ్మినేనిపాలెం తిర్లాపురం క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు పనులకు నాగులవంచ వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. అగ్రిమెంట్ సమయంలోగా పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే ఆటమ్ బాంబ్ పేలబోతోంది

## మరోసారి మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



నాటు బాంబు..లక్ష్మిబాంబు కాదు.. త్వరలోనే ఆటమ్ బాంబ్ పేలబోతోంది అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాటుబాంబు పేలబోతోంది అంటూ ఇదివరకే ఓసారి కీలక వ్యాఖ్యలు చేసిన మంత్రి ఈసారి ఆటమ్ బాంబ్ పేలబోతోంది అంటూ ప్రకటించారు. గుమ్మడికాయ దొంగలు ఎవరు అంటే బీఆర్ఎస్ నేతలు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని ప్రశ్నించారు. తప్పు చేసిన ఎవ్వరినీ చట్టం వదిలి పెట్టదని.. ఏ తప్పూ చేయకపోతే అంత వివరణ ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి చెందిన రూ.55 కోట్లు ఎక్కడికి వెళ్ళాయో త్వరలోనే బయటపడతాయని, అపుడు ఎవరు ఏమిటనేది ప్రజలకు తెలుస్తుందని పేర్కొన్నారు.

త్వరలోనే ఆటంబాంబు పేలుతుంది.. సిద్ధంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. కాగా ఫార్ములా ఈ రేసింగ్ కేసులో జరిగిన అక్రమాల్లో కేటీఆర్ జైలుకు వెళతారనే ప్రచారం నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనం రేపుతున్నాయి.

# హామీల అమలులో చతికిలపడ్డ కాంగ్రెస్?

(మొదటి పేజీ తరువాయి)



ఉద్యమాలకు బీజేపీ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బీజేపీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యులున్న పార్టీ బీజేపీయేనని తెలిపారు. ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకమారు గ్రామస్థాయి నుంచి సంస్థాగత ఎన్నికలను నిర్వహించుకునే ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. పదేళ్లకు ఒకసారి సభ్యత్వ నమోదు చేసే పార్టీ బీజేపీ అన్నారు. తెలంగాణలో 31 లక్షల సభ్యత్వ సేకరణ పూర్తయిందన్నారు. 15వరకు సభ్యత్వ సేకరణ చేపట్టాలన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయిల్లో నిర్దేశించుకున్న సమయంలోపు లక్ష్యాలను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో కుటుంబాల ఆధారంగా పార్టీలు నడుస్తున్నాయని కిషన్‌రెడ్డి విమర్శించారు. జమ్మూకశ్మీర్ నుంచి మొదలు తమిళనాడు వరకూ కొడుకు, అల్లుడు, బిడ్డ ఇలాంటి విధానం కొనసాగుతుందన్నారు. మరోవైపు తెలంగాణలో బీఆర్ఎస్ అహంకార పూరితంగా పాలించిందని, దోపిడీ చేసిందని ప్రజలు భావించారన్నారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి యేడాది గడిచినా ఒక్క రేషన్ కార్డు, పెన్షన్ రూ. 4వేలు, గృహ నిర్మాణాలకు భూమిపూజ చేయలేదన్నారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారన్నారు. రైతాంగ, బడుగ బలహీన, నిరుద్యోగ విద్యారంగ, మహిళలు, నిరుపేదల సమస్యలపై బీజేపీ తరఫున ప్రజలకు అండగా నిలవాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యానికి సంబంధించి చివరి గింజ వరకూ కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఎన్నివేల కోట్లయినా ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉంటే ఇక్కడి ప్రభుత్వం మధ్యవర్తులు, మిల్లర్లు, దళారీలతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్న పరిస్థితి ఉందన్నారు.

# రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)



సాధించడంలో ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మన రాష్ట్రం నుంచి మెయిన్స్‌కు ఎంపికైన వారికి ఇంధన శాఖ పక్షాన ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ప్రభుత్వంనుంచి ప్రోత్సాహంగా అందించినట్లు తెలిపారు. మెయిన్స్‌సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి కూడా లక్ష రూపాయలు ప్రోత్సాహంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి మెటీరియల్, ప్రత్యేక శిక్షణ వంటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రోత్సాహకాలు అందిస్తున్నటు వివరించారు. సివిల్ సర్వీస్‌కు మన రాష్ట్రానికి అంత ఎక్కువ లబ్ది చేకూర్చే అవకాశం ఉ ంటుందన్నారు. యూపీ క్యాడర్లో పనిచేస్తున్నపటికి ప్రాంతీయ అభిమానంతో తెలుగు వారైన మోహన్‌రావు, అరుణల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో యుపీఎస్సీ కోచింగ్ సెంటర్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎ అంశాలపై దృష్టి పెట్టి ఎలా చదివితే ఎంపిక అవుతామో తెలుసుకుంటే ఎక్కువ మంది సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఉత్తర భారత దేశంలో ఎక్కువ అకాడమీలు అందుబాటులో ఉండడంతో ఆ రాష్ట్రాల నుంచి సివిల్ సర్వీసెస్‌కు ఎక్కువ మంది ఎంపిక అవుతున్నారని తెలిపారు. మన రాష్ట్రానికి మేలు జరగలంటే పెద్ద సంఖ్యలో సివిల్స్ కోచంగ్ అకాడమీలు రావలసిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రావ్స్ అకడామీ చైర్మన్ డాక్టర్ మోహన్‌రావ్ (ఐఏఎస్), అరుణ మోహన్‌రావ్ (ఐపీఎస్), ముస్కాన్ కౌర్‌రావ్, ఎం.తన్మయి రావ్, ఫ్యాకల్టీలు తన్యసెగల్, హార్షవర్ధన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రం శంకర్, సుక్కా రాజు కెనడీలు పాల్గొన్నారు.

# జైలుకెళ్లడానికి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)



పలికారు. ఏసీబీ నుంచి తనకు ఎలాంటి నోటీసు రాలేదని, న్యూస్ పేపర్ల నోటీసులే వస్తున్నా యని వ్యంగ్యంగా పేర్కొన్నారు. సీఎం రేవంత్ ఉడుత ఊపులకు భయపడేది లేదని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేయాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలు పన్నుతు న్నాయని ఆరోపించారు. తనపై విచారణకు గవర్నర్ అనుమతి ఇస్తే, ఆయన విచక్షణకే వదిలేస్తానన్నారు. రాజ్ భవన్ వేదికగా బీజేపీ, కాంగ్రెస్ ములాఖత్ బయట పడిందని మండి పడ్డారు. రాష్ట్రానికి రూ. లక్షల కోట్ల పెట్టుబ డులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా? అని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ హామీలపై ప్రశ్ని స్తూనే ఉంటానన్నారు. తనపై వచ్చిన ఆరోప ణలపై విచారణ చేపడితే ఎదుర్కొంటానన్నా రు. విశ్వనగరాల సరసన హైదరాబాద్‌ను చేర్చాలనే ఉద్దేశంతోనే ఫార్ములా-ఈ కారు రేసింగ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఫార్ములా-1 రేసింగ్‌ను నిర్వహించేందుకు అనేక దేశాలు పోటీ పడతాయని, అయితే దానిని హైదరాబా ద్‌లో నిర్వహించేందుకు నిర్వాహకులు అంగీక రించకపోవడంతో ఫార్ములా-ఈ రేసింగ్‌కు మొగ్గు చూపామన్నారు. ఫార్ములా-1 రేసింగ్ తొలిసారి 1946లో జరిగిందన్నారు. ఈ రేస్ నిర్వహణకు అనేక దేశాలు పోటీపడతాయని, భారత్‌లో ఫార్ములా-1 రేసింగ్ నిర్వహించాల ని 2003లోనే చంద్రబాబు ఆశించారన్నారు. కానీ, నిర్వాహకులు సుముఖత చూపించక పోవడంతో సాధ్యం కాలేదన్నారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత మళ్లీ తాను వాళ్లతో మాట్లా డానని, అయినా ప్రయోజనం లేకపోయిందన్నారు. అందుకే ఎలక్ట్రిక్ వాహ నాలతో నిర్వహించే ఫార్ములా-ఈ కారు రేసింగ్ నిర్వహించామన్నారు. 1984లో ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు ఢిల్లీలో జరిగాయని, వాటి కోసం రూ.70,608 కోట్లు ఖర్చు చేశారన్నారు. అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు ప్రభుత్వాలు ఖర్చు చేయ డం సర్వసాధారణమని పేర్కొన్నారు. కామ న్వెల్త్ క్రీడల కోసం ఒరిజినల్ కాస్ట్ కంటే 100 రెట్లకుపైగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసిందని గుర్తు చేశారు. దాంతో పోల్చుకుంటే ప్రస్తుతం నిర్వహణ వ్యయం దాదాపు పది.. పదిహేను రెట్లు పెరుగుతు ందని, కానీ ఓ మంచి ఉద్దేశంతో హైదరాబా ద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహిస్తే.. దానిపై ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాద్ధాంతం చేస్తోం దని దుయ్యబట్టారు. రేసు రద్దు చేసినందుకు రేవంత్‌రెడ్డి, సంబంధిత శాఖలపై కేసు పెట్టాలన్నారు.

తాము బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేస్తే.. రేవంత్‌రెడ్డి బ్యాడ్ ఇమేజ్ తెస్తున్నారని ఆరోపి ంచారు. మేఘా కృష్ణారెడ్డి ఇంటిపైకి ఏసీబీని పంపే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నిం చారు. సుంకిశాల ఘటనలో అవినీతి కేసు పెట్టాల్సి వస్తే కృష్ణారెడ్డిపై పెట్టాలన్నారు. రూ.80 కోట్లు నష్టం జరిగిందని అధికారులు నివేదిక ఇచ్చారని, అంతమేర ప్రభుత్వానికి నష్టం చేసిన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టే దమ్ముందా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# అగ్రిగోల్డ్ కేసులో కీలక మలుపు

## పరిగణనలోకి ఈడీ ఛార్జ్‌షీట్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

అగ్రిగోల్డ్ కేసులో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను నాంపల్లి ఎంఎస్‌జే కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మొత్తం 32 లక్షల ఖాతాదారుల నుంచి అగ్రి గోల్డ్ సంస్థ రూ.6,380 కోట్లు వసూలు చేసినట్లు ఈడీ గుర్తించింది. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, అండమాన్ నికోబార్‌లో రూ.4,141 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది. అగ్రిగోల్డ్ ప్రమోటర్లు ఏవీ రామారా వు, శేషునారాయణరావు, హేమసుందర వరప్రసాద్ పేర్లతో పాటు అగ్రిగోల్డ్ ఫామ్ ఎస్టేట్స్ సహా 11 అనుబంధ కంపెనీల పైనా ఈడీ చార్జిషీటు దాఖలు చేసింది.



# ఏళ్లుగా ఎదురు చూపులే..

**దళిత కాలనీల్లో సీసీ రోడ్లు వేయండి**

**ఏళ్లుగా పరిష్కారం కానీ చీమలకుంటపల్లి దళిత కాలనీల సమస్య**

**తమగోడు పట్టించుకుని తమ కల నెరవేర్చాలని ఎమ్మెల్యే కవ్వంపల్లికి వినతిపత్రం అందజేత**

**సిసి రోడ్డు వేయాలని ఎమ్మెల్యే కవ్వంపెల్లికి వినతి పత్రం అందజేత**

ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

మండల పరిధిలోని చీమలకుంటపల్లి గ్రామంలో ని ఎసి కాలనీ వాసులు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు సిసి రోడ్డు వేయాలని వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామాన్ని సందర్శించి, సర్వే చేయించాలని,చీమలకుంటపల్లి లోని ఎసి కాలనీ, తుమ్మవానిపల్లి కాలనీల లో సిసి రోడ్డు వేయాలని, వర్షాకాలంలో బురదయం, ఎండాకాలంలో దుమ్ము వేస్తుందని, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. వినతి పత్రం ఇచ్చినవారిలో బామండ్ల రవీందర్, మాశం ఆంజనేయులు, బామండ్ల అనిల్, ఆంజనేయులు, రమేష్, నర్సయ్య, మోహన్, బాలయ్య, తదితరులు ఉన్నారు.



# బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేత

ప్రజా భూమి ప్రతినిధి, వేములవాడ

వేములవాడ పట్టణానికి చెందిన ఆడెపు గంగాధర్ 2023 జనవరిలో ఎల్ టి వైర్ తగిలి విద్యుత్ ప్రమాదానికి గురై మరనించగా గంగాధర్ కుటుంబ సభ్యులకు సెస్ విద్యుత్ సహకార సంస్థ 5 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా గంగాధర్ భార్య ఆడెపు మాధవికి గురువారం క్యాంపు కార్యాలయంలో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మిరాజం, సెస్ ఏఈ సిద్ధార్థ పాల్గొన్నారు.



# మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే కవ్వంపల్లి

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలంలోని యాదవుల పల్లి గ్రామంలో గురువారం మార్నింగ్ వాక్ లో భాగంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడానికి స్థానిక ప్రజలను కలిసి వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు,మహిళలు,గ్రామస్తులు,చిరు వ్యాపారులతో ముచ్చటించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎం పి టి సి బండారి రమేష్, ఎస్ ఎల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**పెద్ద ఎత్తున భక్తుల ప్రత్యేక పూజలు..**

**సుధీర ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు...**

**ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని పిలుపు.**



ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి

కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పామ్ బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం గురువారం భక్తులతో కిటకిట లాడింది.శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపీతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ



ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని, భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆలయ నిర్మాణం పనులు 80శాతం పూర్తయ్యా యని స్వామివారి భక్తులు సహకరిస్తే త్వరలోనే విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని చెప్పారు.మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పామ్ బండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు.

ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్, సిద్ధిపేట, హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్, పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు కరీంనగర్ విద్యార్థిని ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్



సంగారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలలో అండర్ 14 మహిళల -22కేజీ విభాగంలో గుండి గోపాలరావుపేట అక్షర హై స్కూల్ కి చెందిన విద్యార్థిని కమటం అద్వైత స్వర్ణ పథకం సాధించి 11నుండి 17వరకు పంజాబ్ లో లూథియానా జరగబోయే జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపిక అయ్యారు.కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ కరీంనగర్ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్, కరీంనగర్ డిస్టిక్ కియో జనరల్ సెక్రెటరీ కరాటే మాస్టర్ ఇంటర్ నేషనల్ బ్లాక్ బెల్ట్ డిప్లమా డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్,అక్షర హై స్కూల్ ప్రిన్సిపాల్ మినుకుల మునీందర్ సుంకె రాజు,రమేష్ ,భాను తేజ,రవి తేజ అన్వేష ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

# పేదలకు పౌష్టికాహారం అందించడమే ఆహార భద్రత కమీషన్ లక్ష్యం

**అధికారులు అలసత్వం వహించొద్దు**

**రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్**




ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

నిరుపేదలకు పౌష్టికాహారం అందించడమే ఆహార భద్రత కమీషన్ లక్ష్యం అని రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండల పరిధిలోని గుండ్ల పల్లి,గునుకుల కొండాపూర్, జంగపల్లి గ్రామాల్లో రేషన్ షాపులు, అంగన్వాడీ కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను, ఆయన ఫుడ్ కమీషన్ సభ్యురాలు భారతి, అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.గునుకుల కొండాపూర్ గ్రామంలో రేషన్ షాపు నిర్వహణ సరిగా లేదని, జంగపల్లి అంగన్వాడీ కేంద్రంలో స్టాక్ వివరాలు, జంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించి, వారి ఆరోగ్య పరిస్థితిని , బోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రతి పౌరునికి పౌష్టికాహారం అందడం అని దీని కోసం అధికారులు సమిష్టి కృషి చేయాలని, సూచించారు. పౌష్టికాహారం అందించడానికి ఆహార భద్రత కమీషన్ ఏర్పాటు చేశారని, అంగన్వాడీ కేంద్రాలను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పౌష్టికాహారం లోపంతో ఉండకూడదని, బాల్యంలో సరైన ఆహారం తీసుకుంటేనే రాబోయే తరాలకు గట్టి పునాది వేసిన వాల్లు అవుతారని అన్నారు. రక్త హీనత ను అధికమించాలని, సూచించారు.మండలం లో తమ దృష్టికి వచ్చిన అంశాలను జిల్లా కేంద్రంలో జరిగే రివ్యూ మీటింగ్ లో ప్రస్తావించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పౌష్టికాహారం అందించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఆహార భద్రత కమీషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, డీఈవో జనార్ధన్ రావు, డీఎస్ ఓ నరసింహారావు, డీఎం రజనీకాంత్, డీ ఆర్డీవో శ్రీదర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ సునీత, తహశీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్,ఎంఈఓ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి



బెజ్జంకి మండలంలోని రేగులపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ గురువారం పరిశీలించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వల గురించి నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకి తీసుకురావాలని తెలిపారు. వీరి వెంట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డీఎస్ఓ తనుజ,తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కడవేరుగు ప్రవీణ్,సూపరిండెంట్ అంజయ్య,ఎంపీఓ మంజుల,సిసి సారయ్య,పంచాయతీ కార్యదర్శి కార్యదర్శి జీవన్ రెడ్డి,రైతులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా 75వ బి ఎస్ జీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, సికింద్రాబాద్ :

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను గురువారం సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్, గైడ్ విద్యార్థులకు మార్చ్ పాస్ట్, డ్రాయింగ్, హండిక్రాఫ్ట్స్, క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించగా ప్రధమ, ద్వితీయ బహుమతులు పొందిన వివిధ పాఠశాలల స్కౌట్, గైడ్ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. స్కౌట్స్, గైడ్స్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను రంజింప చేశాయి. ఈ సందర్భంగా గైడింగ్ లో 24 సంవత్సరాల పాటు తన సేవలను అందించిన ప్రేమలత ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్కౌట్స్ జిల్లా కమిషనర్, డిప్యూటీ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన తనకు ఈ స్కార్ఫ్ చిన్ననాటి స్కౌట్ రోజులను గుర్తు చేశాయన్నారు. స్కౌట్స్, గైడ్స్ ను సోషల్ సోల్జర్స్ గా అభివర్ణించారు.

కార్యక్రమంలో జిల్లా చీఫ్ కమిషనర్ కేవి దేవదత్, అధ్యక్షుడు డి.మాధవ రావు, కార్యదర్శి రమేష్ చందర్, కోశాధికారి రాజ శేఖర్ రెడ్డి, జిల్లా కమీషనర్ స్కౌట్స్ (అడల్ట్ రెసోర్స్) కమీషనర్ ఎం.హెచ్. బటేనా, జిల్లా కమీషనర్ గైడ్స్ వరలక్ష్మీ (అడల్ట్ రెసోర్స్) సహ కార్యదర్శి రీటా ల్యాకే, ట్రైనింగ్ కమిషనర్ విజయ భాస్కర్, గైడ్స్ ట్రైనింగ్ కమిషనర్ ఇందుమతి, స్కౌట్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ గౌరీనాద్, గైడ్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ సంగీత పాండే, రోవర్స్ కమిషనర్ విష్ణు ప్రసాద్ ల తో పాటు పలువురు స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు, పలు స్కూల్స్ స్కౌట్స్, గైడ్స్ పాల్గొన్నారు.



# మాల సంఘంలో విలీనం కానివ్వం

**నేతకాని సంఘం మండలాద్యక్షుడు రాజేష్ డిమాండ్**

**ఎమ్మెల్యే వివేక్ వ్యాఖ్యలపై మండిపాటు**

ప్రజాభూమి ప్రతినిధి, తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ స్టేజి వద్ద రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేశ్ ఆదేశాల మేరకు మండల నేతకానీ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మండలాద్యక్షుడు దుర్గం అశోక్ మాట్లాడుతూ నేతకాని కులాన్ని కించ పరిచే విధంగా మాల నేతకానీ సంఘం లో విలీనం చేయడానికి చెన్నూర్ శాసన సభ్యులు వివేక్ వెంకటస్వామి చేసిన వాక్యాలు ఖండిస్తూ వ్యతిరేకంగా నినాదాలు చేశారు తమ కులాన్ని మాల కుల సంఘంలో కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు నేతకానీ సంఘానికి క్షమాపణలు చెప్పాలని లేదంటే వివేక్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు తమ కులాన్ని నేత కానీ కులంగానే ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో నేత కానీ మండల నాయకులు బాల్రెడ్డి,మచ్చ భూపతి,దుర్గం మదునయ్య, చిట్టిబాబు,ప్రభాకర్,తిరుపతి,సంపత్,సంజయ్,రాజమల్లు,రాజ్కుమార్, ఓదయ్య,లక్ష్మణ్,శివ,రాములు తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**కార్యాలయంలో మొక్కలు నాటిన తహసీల్దార్ ఇప్ప నరేందర్**

ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

గన్నేరువరం మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నేరువరం మండల తాసిల్దార్ ఇప్ప నరేందర్ పాల్గొని తాసిల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ప్రతి ఒక్కరూ వాళ్ళ తల్లితండ్రుల పేర్ల మీద మరియు వాళ్లకు ఇష్టమైన వ్యక్తుల పేర్ల మీద మొక్కలు నాటి వాటిని సంరక్షణగా చూసుకుంటే చెట్లు మొక్కలు పర్యావరణ నుంచి మనల్ని కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రజనీ కాంత్ రెడ్డి యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు అనిల్, బాబు, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

# ఉజ్వల పార్కుకు వెలిచాల పార్కుగా పేరు పెట్టాలి

## జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి..

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నేతల వినతి



**ప్రజాభూమి ప్రతినిధి,కరీంనగర్..**

కరీంనగర్ ఉజ్వల పార్కుకు దివంగత నేత, తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సరిల్లా రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గండి రాజేశ్వరరావు పలువురు నాయకులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు.

జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పరిత పించారని పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్‌లోని ఏ ప్రదేశంలోనైనా విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా జగపతిరావు పనిచేసిన కాలంలో దిగువ మానేర్ డ్యామ్ పక్కన ఒక ఉజ్వల పార్కును ఏర్పాటు చేయించారని చెప్పారు. ఇది కరీంనగర్‌కే ప్రస్తుతం తల మానికంగా నిలుస్తున్నదని తెలిపారు. ప్రజలకు పర్యట కంగా ఎంతో ఉపయోగపడుతుందని, ఉజ్వల పార్కుకు పేరు పెట్టాలని వినతి పత్రంలో కోరారు.

జగపతిరావు 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, 1978 నుంచి 1984 వరకు ఎమ్మెల్సీగా,. 1989 నుండి 1994 వరకు కరీంనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు. జగపతిరావు కాంగ్రెస్ పార్టీ చాలా సీనియర్ నేత, డైనమిక్ లీడర్ అని పేర్కొన్నారు. ఆయన అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరీంనగర్ ప్రజలు ఆయనను ప్రజాబంధు అని పిలుస్తారనీ తెలిపారు.

కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో జగపతిరావు కరీంనగర్ లో అడవుల శాతం తక్కువగా ఉన్నందున అతను చాలాసార్లు లోతైన ఆలోచన చేసి కరీంనగర్ ఉజ్వల పార్కు ఏర్పాటుకు శాయశక్తుల కృషి చేశారని తెలిపారు.

జగపతిరావుకు మొక్కలు అన్న చెట్లన్న ఎంతో ప్రాణమని, ఆయన ఇంట్లో మొక్కలతో ఒక పెద్ద నందన వనమే ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

ప్రజల్లో మంచి పేరును జగపతిరావు పేరును కరీంనగర్ ఉజ్వల పార్కు పెట్టాలని మంత్రిని కాంగ్రెస్ నాయకులు కోరారు.



# బీఆర్ఎస్ పాలనలో దగాపడ్డ ఉద్యమకారులు

### మహా పాదయాత్ర పోస్టర్ అవిష్కరణలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**ప్రజాభూమి ప్రతినిధి, తిమ్మాపూర్**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేయగా, రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వారి త్యాగాలను గుర్తించి గౌరవిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27, 28, తేదీల్లో కరీంనగర్ లోని అమరవీరుల స్థూపం నుంచి వేములవాడ మహాదేవుని ఆలయం వరకు నిర్వహించతలపెట్టిన మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్ ను ఆయన గురువారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం తన రాజకీయ అవసరాల కోసం వాడుకొని వదిలేసిందని విమర్శించారు. అన్ని విధాలుగా ఉద్యమకారులను దగా చేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి సముచితరీతిలో గౌరవిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తూ.చ తప్పకుండానెరవేరుస్తుందని, భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మంచి సంకల్పంతో నిర్వహించతలపెట్టిన ఈ పాదయాత్రను విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, రాష్ట్ర మహిళా నాయకురాలు ఐల ప్రసన్న, కంజర్ల రేణుక, భార్గవి , ఫోరం మండలాల అధ్యక్షులు దేవునూరి అంకూస్, గోశెట్టి సంజీవ్, బట్టి చంద్రమౌళి, భూమ సదానందం, కే విద్యాసాగర్, తాటిపల్లి శంకర్, నాయకులు మామిడి మొగిలి, చొప్పరి సుధాకర్, తార, మామిడి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజిక్ డైరెక్టర్ చక్రవర్తి స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు

### కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



బంజారాహిల్స్ రోడ్డునెంబర్-14లోని శబ్దాలయ స్టూడియో సినీమ్యాక్స్ వెనుక ఉన్న అర ఎకరం (20 గుంటలు) స్థలాన్ని రికార్డింగ్ స్టూడియో కోసం అప్పటి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కేఎస్ చక్రవర్తికి కేటాయించగా ఆ స్థలంలో ఉద్దేశించబడిన నిర్మాణాలు చేపట్టకపోగా, కేటాయించి 40 సంవత్సరాలు గడుస్తుండగా కబ్జాదారులు కన్నేశారు. ఇది తమ స్థలమేనంటూ అద్దెలకు ఇచ్చారు. దీంతో ఫిర్యాదు అందుకున్న షేక్‌పేట మండల రెవెన్యూ అధికారులు ఈ అక్రమ నిర్మాణాలను గురువారం పూర్తిగా నేలమట్టం చేశారు. ఇక్కడ ప్రభుత్వ స్థలం హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటుచేశారు. 1984 సంవత్సరం జూన్ 14వ తేదీన అప్పటి ప్రభుత్వం బంజారాహిల్స్ రోడ్డునెంబర్%-%2, 14లలో దర్శకుడు కే రాఘవేందర్‌రావు, నిర్మాత కే కృష్ణమోహన్‌రావు, దర్శక నిర్మాత ఎంఎస్‌రెడ్డి, సంగీత దర్శకుడు కేఎస్ చక్రవర్తికి ఒక్కొక్కరికి 20 గుంటల చొప్పున రికార్డింగ్ స్టూడియోలు, సినిమా థియేటర్ల కోసం ఎకరం రూ.8,500 చొప్పున కేటాయించింది. షేక్‌పేట మండలం షేక్‌పేట విలేజ్ సర్వేనెంబర్ 403లో ఈ స్థలాన్ని కేటాయించగా చక్రవర్తి తనకు ఏ ఉద్దేశ్యంతో కేటాయించారో సంబంధిత రికార్డింగ్ స్టూడియోను నిర్మించుకోలేదు. ఆయన చనిపోయిన తర్వాత ఆయన కొడుకు శ్రీనివాస్ చక్రవర్తి కూడా స్థలాన్ని వినియోగించుకోకపోగా గాలికొదిలేశారు.



# మాల మహానాడు అధ్వరంలో మహా పాదయాత్ర కరపత్ర అవిష్కరణ

**ప్రజాభూమి ప్రతినిధి, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండల మన్నెంపల్లి గ్రామంలో మాల మహిళా సోదరీమణులు ఆధ్వర్యంలో పాదయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్బంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ ఎలుకతుర్తి లో మహా పాదయాత్ర ప్రారంభం అవుతుందని,. పాదయాత్ర ఎల్కతుర్తి నుండి హుజూరాబాద్, కేశపట్నం, మనకొండూర్, తిమ్మాపూర్ మండలం అలుగునూర్,కరీంనగర్ నుండి సుల్తానాబాద్ వరకు సాగుతుందని మండలాల్లో వున్న మండల కేంద్రాలలో ఉన్న మాల కుల బాంధవులు మాల విద్యార్థులు,మేధావులు,కార్మిక సోదరులు, కర్షకులు,యువకులు, మహిళలు సోదరి సోదరీ మణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మేడి అంజయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాలల ఐక్యత కోసం ప్రతి ఒక్క మాల సోదరుడు పాటు పడాలని పిలుపునిచ్చారు. మనువాదా ముసుగులో కొంతమంది మాలలను రెచ్చగొట్టి కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలను మాలలు తిప్పికొట్టాలని మేడి అంజయ్య అన్నారు. మలాలను చైతన్యం చేయడానికి చేపట్టిన మహా పాదయాత్ర ని వియవంతం చేయడానికి మాల మేధావులు అందరు కలిసి రావలసిన అవసరం ఉందని , ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరనున్న పాదయాత్రను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బూడిద శంకరమ్మ, దుస్స శారద, చింతల విమల,బూడిద మధునమ్మ, అసోద లచవ్వ,బూడిద మల్లవ్వ, అసోద దేవమ్మ, అసోద విజయ, మేడి పుష్ప,వేముల ఎంకవ్వ,బూడిద ప్రమీల,బూడిద లత,వేముల అనిల్, అసోద మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# హిందూ ఆలయాల జోలికొస్తే తాట తీస్తాం



హిందువులు దైవంగా భావించే ఆల యాల జోలికొస్తే తాట తీస్తామని బీజేవై ఎం జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ తీవ్ర ంగా హెచ్చరించారు. ఇటీవల హిందు దేవాలయాపై దాడులు తీవ్రతరం అయ్యాయని , హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తే సహించబోమని తిప్పర్తి నికేశ్ హెచ్చరించారు. ఇటీవల శంషాబాద్‌లో హిందు అల యం పై దాడి, సికింద్రాబాద్‌లో అమ్మ వారి విగ్రహం ధ్వసం ఘటనని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే తాము ఊరు కోమని తిప్పర్తి నికేశ్ హెచ్చరించారు.

# పేదవాళ్ళకి ఉచిత వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే మెగా ఉచిత వైద్య శిబిరం..

### 5వందల మందికి వైద్య పరీక్షలు,ఉచితంగా మందుల పంపిణీ...

### ప్రజలకు సేవ చేయడమే ప్రణిధి ఫౌండేషన్ లక్ష్యం..

### యువకులను అభినందించిన గ్రామస్తులు...

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**



ప్రణీధి ఫౌండేషన్ పేదలకు ఎప్పుడు వెన్నుదన్నుగా ఉంటూ,ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ప్రణీతి ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశంగా ముందుకు వెళుతుందని ఫౌండేషన్ ఆర్గనైజర్లు పిల్లి తిరుపతి,బోయిని వంశీకృష్ణ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో గురువారం ప్రణిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొహెడ సాయి కృష్ణ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి ప్రారంభించగా,డాక్టర్ దేవిజ్యోతి ప్రజ్వలన చేశారు.స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ జి దేవి స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

డాక్టర్ సిహెచ్ దయాకర్ షుగర్, బిపి,రక్త పరీక్షలతోపాటు పలు వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు.అనంతరం సాయికృష్ణ హాస్పిటల్ మేనేజర్ కనగండ్ల శ్రీనివాస్ వారి సహకారంతో ఉచిత మందుల పంపిణీ చేశారు.గ్రామంలో గత కొంతకాలంగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రణిధి ఫౌండేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

ఈ వైద్య శిబిరంలో హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాల నర్సింగ్ విభాగం విద్యార్థులు వైద్య సేవలు అందించగా ప్రజల నుండి అనూహ స్పందన లభించిందని, దాదాపు 5వందల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందుల పంపిణీ చేశామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.గ్రామ ప్రజల సహకారతో భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలపారు.

ఈ వైద్య శిబిరంలో సాయి కృష్ణ హాస్పిటల్ మేనేజర్ కనగండ్ల శ్రీనివాస్,వైద్యులు డాక్టర్ దేవి,డాక్టర్ సిహెచ్ దయాకర్,హాస్పిటల్ సిబ్బంది,హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాల నర్సింగ్ విద్యార్థులు,సుద్దాల ప్రవీణ్ కుమార్,దేవసాని కిరణ్ కుమార్ రెడ్డి, టాగూర్ నరేందర్ సింగ్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,పిల్లి కొమురయ్య, గుల్ల కనుకయ్య,కంది నాగరాజు,కంది వేణు, గుళ్ల బాలయ్య,బోయిని సంపతి,ప్రణిధి ఫౌండేషన్ సభ్యులు పిల్లి తిరుపతి, బోయిని వంశీ కృష్ణ,బోయిని ప్రశాంత్,టాగూర్ రాణ ప్రతాప్ సింగ్,కుమ్మం నవీన్,బోయిని ఉమేష్,సుమిత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




ప్రజాభూమి

## భారత్, కెనడా సంబంధాలపై

# మాట్లాడిన జైశంకర్..

### ఆస్ట్రేలియా మీడియా సంస్థపై కెనడా నిషేధం



**భారత్, కెనడా మధ్య సంబంధాలు మరింతగా దిగజారాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్య ప్రతిష్టంభన గురించి విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. దీనిని ప్రసారం చేసిన ఆస్ట్రేలియా మీడియా సంస్థను కెనడా నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో కెనడా హిపోక్రసీపై భారత్ మండిపడింది.**

న్యూఢిల్లీ: భారత్, కెనడా మధ్య సంబంధాలు మరింతగా దిగజారాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్య ప్రతిష్టంభన గురించి విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. దీనిని ప్రసారం చేసిన ఆస్ట్రేలియా మీడియా సంస్థను కెనడా నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో కెనడా హిపోక్రసీపై భారత్ మండిపడింది. విదేశాంగ మంత్రి జైశంకర్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారు. ఆ దేశ విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తో కలిసి ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంభనపై మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన మాధానమిచ్చారు.

కాగా, జైశంకర్ ప్రెస్‌మీట్ జరిగిన కొన్ని గంటల తర్వాత కెనడా స్పందించింది. దీనిని ప్రసారం చేసిన భారతీయ కమ్యూనిటీకి చెందిన ఆస్ట్రేలియా టుడేపై నిషేధం విధించింది. దీనిపై భారత్ మండిపడింది. కెనడా చర్య వింతగా అనిపించిందని, తమను ఆశ్చర్యానికి గురి చేసిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. వాక్ స్వాతంత్ర్యం పట్ల కెనడా హిపోక్రసీని ఇది తెలియజేస్తోందని విమర్శించారు.

మరోవైపు వారాంతంలో నిర్వహించే టొరంటోలోని కాన్సులర్ క్యాంపును భారత్ రద్దు చేసింది. కెనడాలోని హిందూ ఆలయంపై దాడి నేపథ్యంలో భద్రతా కోణంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. కాన్సులర్ క్యాంప్ నిర్వహణ కోసం కెనడా ప్రభుత్వం నుంచి భద్రతా పరమైన హామీ లభించలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఆరోపించారు. అందుకే భారత పౌరుల సేవల కోసం రోటీన్‌గా వీకెండ్‌లో నిర్వహించే ఈ శిబిరాన్ని రద్దు చేసినట్లు వెల్లడించారు.

## ఇప్పుడు గెలిచినా..వచ్చే ఏడాదే

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం..!

### సగర్వంగా రెండోసారి గెలిచిన ట్రంప్..

### అగ్రరాజ్యానికి 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నిక



**అమెరికా** అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. 'మేక్ అమె రికా గ్రేట్ అగైన్' అంటూ ఆయన ఇచ్చిన నినాదానికి అమెరికన్లు ఓట్ల వర్షం కురిపించారు. దీంతో అగ్రరాజ్యానికి 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. 538 ఎలక్టోరల్ ఓట్లలో విజయానికి కావాల్సిన 270 ఓట్లను ట్రంప్ సాధించారు. బుధవారం రాత్రి 11 గంటల సమయానికి ట్రంప్‌నకు 294 ఎలక్టోరల్ ఓట్లు దక్కగా, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ 223 ఓట్లు సాధించారు. మొత్తంగా ట్రంప్ 71,727,828(50.9 శాతం) ఓట్లు దక్కించుకోగా, కమలా హారిస్ 66,836,253(47.4 శాతం) ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల్లో గెలిచిన ట్రంప్.. సగర్వంగా రెండోసారి శ్వేతసౌధంలోకి అడుగుపెట్టబోతున్నారు. అయితే, దానికి ఇంకా సమయం ఉంది. అమెరికాలో గెలిచిన అభ్యర్థి ప్రమాణ స్వీకారం చేయడానికి సుదీర్ఘ సమయం పడుతుంది. ఇంచుమించు 11 వారాల సమయం పడుతుంది. అంటే ఇప్పుడు విజయం సాధించిన వారు వచ్చే ఏడాది జనవరిలోనే ప్రమాణ స్వీకారం చేస్తారు. తొలుత నవంబర్‌లో ఎన్నికైన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం మార్చి 4వ తేదీన జరిగేది. ఇందు కోసం దాదాపు నాలుగు నెలల సమయం పట్టేది. అమెరికాలో 'గ్రేట్ డిప్రెషన్' సందర్భంగా ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నిక నుంచి ప్రమాణ స్వీకారానికి మధ్యలో ఉన్న గ్యాప్‌ను మూడు నెలలకు కుదించారు. ఇందుకోసం 1933లో సవరణను తీసుకొచ్చారు. దాని ప్రకారం నవంబర్‌లో ఎన్నికైన అధ్యక్షుడు జనవరి 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తారు. దీని వెనుక చాలా కారణాలు ఉంటాయని చెబుతుంటారు. ఎన్నికల నుంచి ప్రమాణస్వీకారం మధ్య సుదీర్ఘ వ్యవధి ఉండటానికి అధికార బదలాయింపులు కూడా ఓ కారణమని అక్కడి అధికారులు పేర్కొన్నారు. కొత్త అధ్యక్షుడు, ఆయన బృందం పాలనకు సిద్ధం కావడానికి ఈ సమయం ఇస్తారని సమాచారం. 2025 జనవరి 3న కొత్తగా ఎన్నికైన కంగ్రెషనల్ రిప్రజెంటేటివ్స్, సెనేటర్స్ ప్రమాణ స్వీకారం జరుగుతుంది. 2025 జనవరి 6న ఎలక్టోరల్ కాలేజ్ ఓట్లను కాంగ్రెస్ లెక్కిస్తుంది. దీని కోసం కాంగ్రెస్ ప్రత్యేక సంయుక్త సమావేశం జరుగుతుంది.

270 లేదా అంతకన్నా ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని దేశాధ్యక్షునిగా ప్రకటిస్తారు. దేశ ఉపాధ్యక్షునికి కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. 2025 జనవరి 20న మధ్యాహ్నం దేశాధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేస్తారు.



## ఓడినా.. స్ఫూర్తి నింపిన

# కమలా హారిస్!

**వాషింగ్టన్, నవంబర్ 6:** దశాబ్దం క్రితం కమలా హారిస్‌ను ఒక జర్నలిస్టు 'లేడీ ఒబామా'గా అభివర్ణించాడు. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆమె విజయం సాధించక పోయినా, రాజకీయాల్లో తమకు ద్వారాలు మూసుకుపోలేదన్న విశ్వాసాన్ని మహిళల్లో పాదుకొల్పారు. ముఖ్యంగా మహిళల్లో ఆమె స్ఫూర్తి, ఎనలేని ధైర్యాన్ని ఇచ్చారు. ఒక వేళ ఆమె ఈ ఎన్నికల్లో నెగ్గి ఉంటే తొలి మహిళ, తొలి ఆఫ్రికన్ అమెరికన్, తొలి భారతీయ సంతతి వ్యక్తిగా రికార్డు సృష్టించేవారు. అమెరికాకు తొలి ఉపాధ్యక్షురాలిగా సేవలందించిన 60 ఏండ్ల కమల తండ్రి నల్ల జాతీయుడు కాగా, తల్లి భారతీయురాలు. ఆమె తండ్రి డొనాల్డ్ హారిస్ జమైకాకు చెందిన వారు. చెన్నై నుంచి అమెరికాకు 1958లో వలస వచ్చిన ఆమె తల్లి శ్యామల గోపాలన్‌ను ఆయన వివాహం చేసుకున్నాడు.

కమల 2017లో తొలిసారిగా యూఎస్ సెనేట్‌కు ఎన్నికయ్యారు. అమెరికా ఉపాధ్యక్షురాలిగా ఆమె పూర్వపు ఉపాధ్యక్షుల మాదిరిగా కాకుం డా బైడెన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు.

# ప్రాచీన భారతీయ పండుగ చట్ పూజ

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

### నల్లగండ్లలో నిర్వహించిన చట్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ఉత్తర భారతీయులు కార్తీక మాసంలో ఎంతో పవిత్రంగా జరుపుకునే చట్ పూజ ప్రాచీన భారతీయ పండుగల్లో ఒకటని తెలంగాణ పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఛట్ పూజా కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా కొలిచే గొప్ప పండుగ ఛట్ పూజ అని, బీహార్, జార్ఖండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీకమాసంలో జరుపుకునే పూజ ఛట్ పూజ అన్నారు. మన ప్రాచీన పండుగల్లో ఛట్ పూజ ఒకటని, భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ పండుగ నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఆయురారోగ్య, ఆనందాలను ప్రసాదించమని సూర్య భగవానుడిని ప్రార్థిస్తారని, సూర్యుని ఆరాధిం చడంవల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం నయమౌతాయని నమ్ముతారన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఒక మినీ ఇండియా అని, ఇక్కడ ఏ ప్రాంతం ప్రజలైన సుఖసంతోషాలతో తమ ఆచార సాంప్రదాయాలను కొనసా గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, మంత్రి ప్రగ ధ సత్యనారాయణ, విష్ణువర్ధ న్ రెడ్డి, రాజేందర్, లక్ష్మణ్, సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, పింటు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఎడారిలో మంచు వర్షం..


# చరిత్రలోనే తొలిసారి..

### ఫొటోలు, వీడియోలు వైరల్

**గల్ఫ్ దేశం సౌదీ అరేబియా అనగానే ముందుగా మనకు గుర్తొచ్చేది.. ఎడారి. ఇక్కడ ఎండలు తీవ్రంగా ఉంటాయి. అయితే, ప్రస్తుతం అక్కడ క్రమంగా వాతావరణ పరిస్థితులు మారిపోతున్నాయి. ఈ ఎడారి దేశంలో పలు ప్రాంతాల్లో చరిత్రలోనే తొలిసారి భారీగా మంచు పడుతోంది రోడ్లపై తెల్లటి తివాచీలా పేరుకుపోయిన మంచును చూసి స్థానికులు సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారు.**

సౌదీలోని అల్-జౌఫ్ ప్రావిన్స్ పరిధిలో కనుచూపు మేర మంచు దుప్పటి ఆహ్లాదాన్ని పంచుతోంది. నిజానికి ఈ ప్రాంతం ఏడాదంతా పొడి వాతావరణంతో ఉంటుంది. శుష్క వాతావరణానికి ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతంలో వర్షాలు పడటం, మంచు కురవడం అసాధ్యం. అలాంటిది చరిత్రలో తొలిసారి అక్కడ తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు తలెత్తాయి. భారీగా మంచు కురుస్తుండటం విశేషం. ఎడారి రోడ్లపై రాకపోకలు సాగిస్తున్న స్థానికులు ఈ మంచును చూసి తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఫొటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పంచుకుంటూ.. ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అవి వైరల్‌గా మారాయి.

వాతావరణ పరిస్థితుల్లో గణనీయమైన మార్పుపై యూఏఈ జాతీయ వాతావరణ కేంద్రం స్పందించింది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అంతటా రాబోయే రోజుల్లో ఉరుములు, వడగళ్లతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. మరోవైపు సౌదీ అరేబియా వాతావరణ విభాగం సైతం.. రాబోయే రోజుల్లో తీవ్రమైన వాతావరణ హెచ్చరికలను జారీ చేసింది. సుదీర్ఘ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని స్థానికులకు హెచ్చరికలు జారీ చేసింది. సౌదీ అంతటా భారీ వర్షాలు, వడగళ్ల వానలు, బలమైన గాలులతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అసాధారణ వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.







# కుమారి అంటీకో న్యాయం.. మాకో న్యాయమా..

### స్టాల్స్ కూల్చివేతపై ఆందోళన చేపట్టిన స్ట్రీట్ వెండర్స్

### నాలెడ్జ్ సిటీలో ఫుట్ పాత్ ఫుడ్ స్టాల్స్ తొలగింపు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

కుమారి ఆంటీకి ఓ న్యాయం.. మాకు ఓ న్యాయమా అంటూ మాదాపూర్ నాలెడ్జ్‌సిటి ఫుట్ పాత్ వ్యాపారులు ఆందోళన చేపట్టారు. ఐటీ కారిడార్‌లోని నాలెడ్జ్ సిటీ రోడ్డులో ఫుట్‌పాత్‌లపై వెలసిన ఫుడ్ స్టాల్స్‌ను తొలగించడం ఉద్రిక్తతకు దారి తీసింది. తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా టీజీఐఐసీ, ట్రాఫిక్ పోలీసులు తమ స్టాల్స్‌ను తొలగించడంపై గురువారం ఆందోళనకు దిగారు. ఐటీసీ కొహినూర్ పక్కన ఉన్న నాలెడ్జ్ సిటీ రోడ్డులోని ఫుట్‌పాత్‌లపై కొన్ని స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్ ఉన్నాయి. ఇదే ఫూట్ పాత్ మీద గతకొన్ని రోజులుగా సోషల్ మీడియాలలో ఫేమస్ అయిన కుమారి అంటీ ఫుడ్ స్టాల్ సైతం ఉంది. ఈ ఫుడ్ స్టాల్స్ అన్నీ ప్రధాన రహదారిపై ఉండడం, ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుండడంతో వీరందరిని కొద్ది దూరంలో ఉన్న ఖాళీ స్థలంలోకి తరలించేందుకు టీజీఐఐసీ, ట్రాఫిక్ పోలీసులు సిద్ధమయ్యారు. అయితే అప్పటికే ఆ ఖాళీ స్థలంలో కొందరూ స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్ పెట్టుకొని ఉంటున్నారు. టీజీఐఐసీ ఖాళీ స్థలంలో వీరు అందరూ అనధికారంగా ఉంటున్నారని బుధవారం టీజీఐఐసీ, ట్రాఫిక్ అధికారులు 40 స్టాల్స్‌ను తొలగించారు. తమకు సమాచారం ఇవ్వకుండా స్టాల్స్‌ను తొలగించడంపై స్ట్రీట్ వెండర్స్ గురువారం ఆందోళన చేపట్టారు. ట్రాఫిక్‌కు ఏలాంటి ఇబ్బందులు లేకుండా బతుకుదెరువు నిమిత్తం స్టాల్స్ ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకుంటున్న తమపై దౌర్జన్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ట్రాఫిక్ రద్దీ ఏర్పడేలా ప్రధాన రహదారి వెంట ఫుట్‌పాత్‌పై ఫుడ్ స్టాల్ నడిపిస్తున్న కుమారి అంటీతో పాటు ఇతర ఫుడ్ స్టాల్స్ వైపు కన్నెత్తి చూడని అధికారులు ఖాళీ స్థలంలో ఉన్న తమ స్టాల్స్‌ను తొలగించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫుట్‌పాత్‌పై ఉన్న స్టాల్స్ వైపు వెళ్లవద్దని, వారి వ్యాపారాలకు ఇబ్బందులు కలిగించవద్దని చెప్పిన కూడా అధికారులు తమ పట్ల కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి తమ సమస్యపై దృష్టి సారించి తమకు న్యాయం చేయాలన్నారు. అధికారులు 40 స్టాల్స్ తొలగించడంతో వీటిపై అధారపడి బతుకుతున్న 100 కుటుంబాలు రోడ్డున పడ్డాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజాభూమి

# జెట్ ఎయిర్‌వేస్ కథ ముగిసినట్లే..

## లిక్విడేషన్‌కు సుప్రీంకోర్టు ఆదేశం




జెట్ ఎయిర్‌వేస్ కథ ముగిసింది. దివాలా పరిష్కార ప్రక్రియ ప్రయత్నాలు విఫలమైన నేపథ్యంలో లిక్విడేషన్‌కు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దేశీయ విమానయాన సంస్థ జెట్ ఎయిర్‌వేస్‌కు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆర్థికంగా కుదేలైన ఈ విమానయాన సంస్థ లిక్విడేషన్ ప్రక్రియకు గురువారం ఆదేశాలు జారీ చేసింది. దివాలా పరిష్కార ప్రక్రియ ప్రయత్నాలు విఫలమైన వేళ ఈ ఆదేశాలిచ్చింది.

**రుణ దాతలు,** ఉద్యోగుల ప్రయోజనార్థం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఆస్తుల విక్రయానికి లిక్విడేటర్‌ను నియమించాలని ఎన్‌సీఎల్‌టీ ముంబయి బెంచ్‌ను ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో జెట్ ఎయిర్‌వేస్ కథ ముగిసినట్లయ్యింది.

ఆర్థిక కష్టాలతో జెట్ ఎయిర్‌వేస్ 2019లోనే కార్యకలాపాలు నిలిపివేసింది. దీంతో ఈ వ్యవహారం నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌కు వెళ్లగా.. అక్కడ దివాలా ప్రక్రియ మొదలైంది. ఇందులో జలాన్- కర్లాక్ కన్సార్షియం బిడ్డింగ్‌లో జెట్ ఎయిర్‌వేస్‌ను దక్కించుకుంది. తర్వాత కన్సార్షియానికి, రుణదాతలకు మధ్య విభేదాలు నెలకొన్నాయి. దీంతో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని రుణదాతలు ఎన్‌సీఎల్ఏటీ కి వెళ్లారు. యాజమాన్య హక్కుల బదిలీ విషయంలో ఎన్‌సీఎల్‌టీ ఇచ్చిన ఆదేశాలను అప్పిలేట్ ట్రైబ్యునల్ కూడా సమర్థించింది.

అప్పిలేట్ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా ఎస్‌బీఐ, ఇతర రుణదాతలు సుప్రీంకోర్టు తలుపుతట్టాయి. దీనిపై విచారణ జరిపిన సీజేఐ, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. ఎన్‌సీఎల్ఏటీ ఆదేశాలను పక్కనపెట్టింది. దివాలా ప్రక్రియలో విమానయాన సంస్థను చేజిక్కించుకున్న జలాన్ కర్లాక్ కన్సార్షియం.. ఉద్యోగుల జీత భత్యాలు, నిధులు వెచ్చించడంలో విఫలమైనందున రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించి లిక్విడేషన్‌కు ఆదేశాలు ఇచ్చింది. రుణదాతలు, ఉద్యోగులు, ఇతర భాగస్వామ్య పక్షాల ప్రయోజనార్థం ఈ ఆదేశాలు జారీ చేసింది. దీంతో జెట్ ఎయిర్‌వేస్ ఆస్తులను నగదుగా మార్చనున్నారు.




# 2 రోజుల లాభాలకు బ్రేక్

## నష్టాల్లో ట్రేడ్ అవుతున్న దేశీయ సూచీలు..

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ గెలవడంతో బుధవారం దూసుకుపోయిన దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నేల చూపులు చూస్తున్నాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో నష్టాలు తప్పడం లేదు. ఈ రోజు రాత్రి ఫెడ్ మీటింగ్ నిర్ణయాలు రానున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

రెండు రోజుల లాభాలకు బ్రేక్.. నష్టాల్లో ట్రేడ్ అవుతున్న దేశీయ సూచీలు.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ గెలవడంతో బుధవారం దూసుకుపోయిన దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నేల చూపులు చూస్తున్నాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో నష్టాలు తప్పడం లేదు. ఈ రోజు రాత్రి ఫెడ్ మీటింగ్ నిర్ణయాలు రానున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. దీంతో మంగళ, బుధవారాలు లాభాలు అర్జించిన సూచీలు ఈ రోజు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల బాట పట్టింది. 80 వేల దిగువకు పడిపోయింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే నష్టాల్లో కదలాడుతోంది.



బుధవారం ముగింపు (80, 378)తో పోల్చుకుంటే దాదాపు 200 పాయింట్ల లాభంతో 80, 563 వద్ద గురువారం ఉదయం మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కొద్ది సేపటికే నష్టాల్లోకి జారుకుంది. 80 వేల మార్క్ దిగువకు పడిపోయింది. గరిష్టం నుంచి ఏకంగా వెయ్యి పాయింట్లు కోల్పోయి 79, 487 వద్ద కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:15 గంటల సమయంలో సెన్సెక్స్ 858 పాయింట్ల నష్టంతో 79, 533 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ఒక దశలో 280 పాయింట్లకు పైగా పడిపోయింది. ప్రస్తుతం 260 పాయింట్ల నష్టంతో 24, 218 వద్ద కొనసాగుతోంది.

సెన్సెక్స్‌లో అపోలో హాస్పిటల్స్, గుజరాత్ గ్యాస్, చంబల్ ఫెర్టిలైజర్స్, గెయిల్ షేర్లు లాభాలు అందుకుంటున్నాయి. హిందోల్కా, గ్లెన్‌మార్క్, ముత్తూట్ ఫైనాన్స్, ఎస్కార్ట్స్ కుబోటా షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ ప్రస్తుతం 21 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 485 పాయింట్ల నష్టంలో ఉంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 84.31గా ఉంది.




# అపోలో హాస్పిటల్స్ లాభం రూ.379 కోట్లు

**అపోలో హాస్పిటల్స్ సెప్టెంబరు త్రైమాసికానికి అనుబంధ కంపెనీలతో కలిసి (కన్సాలిడేటెడ్) రూ.5,589 కోట్ల ఆదాయంపై రూ.816 కోట్ల స్థూల లాభం, రూ.379 కోట్ల నికర లాభం ఆర్జించింది...**

న్యూఢిల్లీ: అపోలో హాస్పిటల్స్ సెప్టెంబరు త్రైమాసికానికి అనుబంధ కంపెనీలతో కలిసి (కన్సాలిడేటెడ్) రూ.5,589 కోట్ల ఆదాయంపై రూ.816 కోట్ల స్థూల లాభం, రూ.379 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 15 శాతం, స్థూల లాభం 30 శాతం, నికర లాభం 63 శాతం పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలలను పరిగణనలోకి తీసుకున్నా రూ.10,675 కోట్ల ఆదాయంపై రూ.1,491 కోట్ల స్థూల లాభం, రూ.684 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 15 శాతం, స్థూల లాభం 31 శాతం, నికర లాభం 71 శాతం పెరిగాయి.

# ఆర్థిక ప్రణాళిక.. అవగాహన

**ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రణాళిక కలిగి ఉండడం చాలా అవసరం... ఈ ప్రణాళిక ప్రాముఖ్యతలో ముఖ్యంశాలు**

### డబ్బు నిర్వహణ, పొదుపు

మనీ మేనేజ్‌మెంట్‌లో రాణించాలంటే కొంత ఆర్థిక అవగాహన, నిబద్ధత ఉంటే సరిపోతుంది. కొద్ది స్థాయిలో పట్టుదల చూపించారంటే మీరు కూడా దాన్ని సులువుగా నిర్వహించవచ్చు. సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ మంచి పొదుపు అలవాటుతో ప్రారంభమవుతుంది. సంపాదించే ప్రతి ఒక్కరూ వారి ఆదాయంలో కనీసం 10-20 శాతం పొదుపు కోసం పక్కన పెట్టడం ద్వారా క్రమబద్ధమైన పొదుపును ప్రారంభించవచ్చు. తర్వాత కాలక్రమేణా అదనపు నిధిని సమకూర్చుకోవడానికి ప్రణాళిక రచించవచ్చు. ఇలా సేకరించిన నిధి అత్యవసర నిధిగా మారి క్రమంగా పెద్దదవుతుంది.

### రుణాలు

మీరు వివిధ ప్రయోజనాల కోసం ఏదో ఒక సమయంలో రుణం తీసుకోవాల్సిన అవసరం రావచ్చు. అయినప్పటికీ, మీ రుణాన్ని తెలివిగా ఎలా నిర్వహించాలో తెలియకపోతే ముఖ్యమైన లక్ష్యాలకు దూరమవుతారు. మీ క్రెడిట్ కార్డు బిల్లులను సకాలంలో చెల్లించండి. క్రెడిట్ రోల్-ఓవర్ సౌకర్యాన్ని ఉపయోగించకుండా ఉండండి. మీ దగ్గర నిధులు లేనప్పుడు,



క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించడానికి కనీస బిల్లు చెల్లించే సౌకర్యమున్నప్పటికీ, దానికి బదులుగా తక్కువ వడ్డీ రేటుకు లభించే ఫ్లెక్సీ పే రుణాన్ని ఉపయోగించుకోండి. దీనివల్ల తక్కువ వడ్డీ రేటు, తక్కువ వాయిదాలలో బకాయిని చెల్లించవచ్చు. క్రెడిట్ కార్డులు వాడేవారు శాశ్వత రుణ ఊచ్చులో చిక్కుకోకుండా ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఎల్లప్పుడూ రుణాన్ని చివరి ప్రయత్నంగా ఉంచండి. వీలైనంత వరకు వాహన, ఇంటి రుణాలపై అధిక డౌన్ పేమెంట్లు చేయడానికి ప్రయత్నించండి.

### ఖర్చులు

ప్రతి ఒక్కరు తమ దైనందిన అవసరాలకు డబ్బును ఖర్చు చేయవలసి ఉంటుంది. మీ ఖర్చులు అదుపులో ఉంచడానికి నెలవారీ బడ్జెట్‌ను సిద్ధం చేయండి. బడ్జెట్..మీకు ఎంత డబ్బు వస్తోంది, ఆ నిధులు ఎలా ఖర్చు అవుతున్నాయో చూపిస్తుంది. బడ్జెట్ లేకపోతే మీ నగదు ప్రవాహాలను నియంత్రించలేరు. ఖర్చులను అద్దె, కిరాణా, విద్యుత్ వంటి ప్రత్యేక భాగాలుగా విభజించండి. ఖర్చు చేసేటప్పుడు బడ్జెట్‌కు కట్టుబడి ఉండడానికి ప్రయత్నించండి. అనవసరమైన లేదా నివారించదగిన వస్తువులను కొనుగోలు చేయకుండా మిమ్మల్ని మీరు నిరోధించుకోండి. చాలా అవసరమైన వస్తువులు, తక్కువ అవసరం గల వస్తువుల జాబితాను తయారుచేసుకోవడం ద్వారా అనవసరమైన ఖర్చులను నిరోధించవచ్చు లేదా వాయిదా వేయొచ్చు. ముఖ్యంగా, మీ వేతనం/ఆదాయం పెరిగినా సరే మీ జీవనశైలిని పెంచుకోవడానికి బదులుగా దాన్ని పెట్టుబడుల వైపు మళ్లించండి.

# స్వల్పంగా పెరిగిన ధరలు

బంగారం , వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? బుధవారంతో పోల్చుకుంటే గురువారం నుంచి బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. ఇటీవల క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు బుధవారం మాత్రం స్వల్పంగా పెరిగాయి. స్వల్పంగా పెరిగిన ధరలు.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

బంగారం , వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? బుధవారంతో పోల్చుకుంటే గురువారం నుంచి బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. ఇటీవల క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు బుధవారం మాత్రం స్వల్పంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో నేడు (నవంబర్ 7న) ఉదయం 7.00 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 80, 350కి చేరింది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 80, 510కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 73, 810కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 80, 360కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 73, 660కి చేరింది. వెండి ధరలు కేజీకి వంద రూపాయలు తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

| దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు | ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి) |
|---|---|
| హైదరాబాద్‌లో రూ. 80, 360, రూ. 73, 660 | హైదరాబాద్‌లో రూ. 1,04,900 |
| విజయవాడలో రూ. 80, 360, రూ. 73, 660 | విజయవాడలో రూ. 1, 04, 900 |
| ఢిల్లీలో రూ. 80, 510, రూ. 73, 810 | ఢిల్లీలో రూ. 95, 900 |
| ముంబైలో రూ. 80, 360, రూ. 73, 660 | చెన్నైలో రూ. 1, 04, 900 |
| వడోదరలో రూ. 80, 410, రూ. 73, 590 | కోల్‌కతాలో రూ. 95, 900 |
| కోల్‌కతాలో రూ. 80, 230, రూ. 73, 710 | కేరళలో రూ. 1, 04, 900 |
| చెన్నైలో రూ. 80, 360, రూ. 73, 660 | ముంబైలో రూ. 95, 900 |
| బెంగళూరులో రూ. 80, 360, రూ. 73, 660 | బెంగళూరులో రూ. 95, 900 |
| కేరళలో రూ. 80, 360, రూ. 73, 660 | వడోదరలో రూ. 95, 900 |
| పుణెలో రూ. 80, 360, రూ. 73, 660 | అహ్మదాబాద్‌లో రూ. 95, 900 |



గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

ప్రజాభూమి



# 'త్రిబాణధారి బార్బరిక్'

## ఉదయ భాను ఫస్ట్ లుక్

భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ పాత్రను ఆధారంగా తీసుకుని 'త్రిబాణధారి బార్బరిక్' అనే చిత్రం రాబోతోంది. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి ఆదిధాల నిర్మించిన ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద తెరకెక్కించిన ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను తాజాగా రిలీజ్ చేయడంతో ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి.తాజాగా ఈ మూవీ నుంచి మరో అప్డేట్ వదిలారు. ప్రముఖ నటి ఉదయభాను పుట్టిన రోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి అదిరిపోయే పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఉదయ భాను పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసి మరింత హైప్ పెంచేశారు. వాకిలి పద్మ అనే పాత్రను ఉదయ భాను పోషించారు. ఇక ఆమె పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను చూస్తుంటే.. ఆ స్వాగ్, యాటిట్యూడ్, కుర్చీలో కూర్చున్న తీరు అన్నీ కూడా కొత్తగా ఉన్నాయి. చాలా ఏళ్ల తరువాత ఉదయ భానుకి మంచి పాత్ర పడ్డట్టుగా కనిపిస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. ఇకపై ఇలానే సర్ ప్రైజింగ్ అప్డేట్లతో ఆడియెన్స్‌ను చిత్రయూనిట్ అలరించనుంది.ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహా, సాంచి రాయ్, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేష్, మొట్టా రాజేంద్ర, ఉధయభాను కీలక పాత్రలు పోషిస్తున్నారు

# భయపెడుతోన్న ఘాటీ

**టాలీవుడ్** స్వీటీ అనుష్క బాహుబలి తర్వాత పెద్దగా సినిమాలు చేయడం లేదు. గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ద్వారా ప్రేక్షరులను పలకరించింది. ఆ తర్వాత మళ్లీ ఏ ప్రాజెక్ట్‌లోనూ కనిపించలేదు. దీంతో అనుష్క ఫ్యాన్స్ సినిమాలకు గుడ్ బై చెప్పేయనుందా అన్న డైలామాలో పడ్డారు. అయితే ఇవాళ ఆమె పుట్టినరోజు సందర్భంగా అనుష్క ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఆమె నటిస్తోన్న తాజా చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాకు క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీకి ఘాటీ అనే టైటిల్ ఖరారు చేశారు. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. దాదాపు 47 సెకన్ల పాటు ఉన్న గ్లింప్స్ అనుష్క ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. చేతిలో కొడవలి పట్టుకున్న అనుష్క ఫుల్ మాస్ యాక్షన్‌తో అదరగొట్టేశారు. ఈ సినిమాను మహిళ ఓరియంటెడ్ కథగానే తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో అనుష్క పాత్ర చూస్తుంటే ఓ రేంజ్‌లో ఉండనుందని గ్లింప్ల్‌తోనే అర్థమవుతోంది. మరోసారి అరుంధతి రేంజ్ నటనను ఘాటీ గుర్తుకు తెచ్చేలా కనిపిస్తోంది. ఈ సినిమాను తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో తెరకెక్కిస్తున్నారు.



# మహేష్‌కి తేజ సజ్జా, రానా సారీ ఎందుకు!

హీరో తేజా సజ్జా, హీరో రానా దగ్గుబాటిపై మహేష్ బాబు ఫ్యాన్స్ మండిపడుతున్నారు. అందుకు కారణం ఇటీవల వీరిద్దరూ ఐఫా వేడుకలలో చేసిన వ్యాఖ్యలే. కొన్ని రోజుల క్రితం జరిగిన ఐఫా వేడుకలలో తేజ సజ్జా, మహేష్ ఇద్దరిని పోలుస్తూ హీరో రానా చేసిన కామెంట్స్ ఇప్పుడు మహేష్ అభిమానుల కోపానికి కారణమైంది. మ్యాటర్‌లోకి వెళితే..

2024 సంక్రాంతికి విడుదలైన 'హనుమాన్' చిత్రం భారీ విజయాన్ని అందుకుంది. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ సినిమాతో పాటు సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'గుంటూరు కారం' సినిమా కూడా విడుదలైంది. అటు తేజా సజ్జా 'హనుమాన్', ఇటు మహేష్ బాబు 'గుంటూరు కారం' చిత్రాలు పోటాపోటీగా బరిలోకి దిగాయి. కానీ ఇందులో 'హనుమాన్' సినిమాకు సరిగా థియేటర్లు లభించకపోయినప్పటికీ భారీ వసూళ్లను రాబట్టి సంచలన విజయాన్ని నమోదు చేసింది. అయితే ఆ సమయంలో థియేటర్ల కేటాయింపుపై పెద్ద చర్చే జరిగింది. ఆ చర్చ చాలా రోజుల వరకు కొనసాగుతూనే ఉంది. ఇక ఇప్పుడు హీరో తేజా సజ్జా, హీరో రానా దగ్గుబాటిపై మహేష్ బాబు ఫ్యాన్స్ మండిపడుతున్నారు. అందుకు కారణం ఇటీవల వీరిద్దరూ ఐఫా వేడుకలలో చేసిన వ్యాఖ్యలే. కొన్ని రోజుల క్రితం జరిగిన ఐఫా వేడుకలలో తేజ సజ్జా, మహేష్ ఇద్దరిని పోలుస్తూ హీరో రానా చేసిన కామెంట్స్ ఇప్పుడు మహేష్ అభిమానుల కోపానికి కారణమైంది. సంక్రాంతికి విడుదలైన సినిమాల గురించి మాట్లాడుతూ సరదాగా మాట్లాడాడు రానా. కానీ తమ హీరోను తేజా సజ్జాతో పోల్చడం నచ్చలేదని అంటున్నారు మహేష్ ఫ్యాన్స్.





“

**మాములుగా** మనకు ఒకరిద్దరు స్టార్ హీరోలు కనిపిస్తేనే అభిమానుల ఆనందానికి హద్దులు ఉండవు. అలాంటిది ఒకేసారి ఐదారుగురు పెద్ద స్టార్స్ ఒకే ప్లేస్‌లో దర్శణమిచ్చి వారి వారి ఫ్యాన్స్‌ను సంభ్రమాశ్చర్యాలకు గురి చేశారు. మాములుగా మనకు ఒకరిద్దరు స్టార్ హీరోలు కనిపిస్తేనే అభిమానుల ఆనందానికి హద్దులు ఉండవు. అలాంటిది ఒకేసారి ఐదారుగురు పెద్ద స్టార్స్ ఒకేసారి సరదాగా గడపడం.. ఆ ఫొటో బయటకు వస్తే ఇక ఫ్యాన్స్ సంబరానికి ఆకాశమే హద్దుగా ఉంటుంది. అలాంటి దృశ్యమే గురువారం సంభవించింది. దీంతో ఫ్యాన్స్ ఆ ఫొటోను ట్రెండింగ్ చేస్తున్నారు.



# తారలంతా ఒకేచోట..




తాజాగా టాలీవుడ్ హీరోలు చిరంజీవి , నాగార్జున , మహేశ్‌బాబు , రామ్ చరణ్ , అఖిల్, ఉపాసన , నమ్రత ఇలా వీరంతా మాల్దీవుల్లో ఓ బిజినెస్ మేన్ జన్మదిన వేడుక కోసం వెళ్లి అంతా కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ ఫొటోను నమ్రత తన ఇన్ స్టాలో షేర్ చేయగా ఇప్పుడు ఈ ఫొటో సోషల్ మీడియాలో వీపరీతంగా వైరల్ అవుతోంది. మీరూ ఓ లుక్కేయండి.

కమల్ హాసన్‌కు శ్రుతి హాసన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో దిగిన ఓ ఫొటోను పంచుకున్నారు. కమల్‌హాసన్ 70వ పుట్టినరోజు సందర్భంగా శ్రుతి హాసన్ విషెస్ చెప్పారు. తండ్రికి శుభాకాంక్షలు చెబుతూ ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. ఈసందర్భంగా ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. 'హృదయపూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు అప్పా.. మీరు ఈ ప్రపంచంలోనే అరుదైన రత్నం. మీ కుమార్తెగా పుట్టడం నా అదృష్టం.



## నాన్నా.. నువ్వు అరుదైన రత్నానివి

మీ పక్కన నడవడం నాకు ఇష్టమైన వాటిల్లో ఒకటి. మీరు దేవుడిని నమ్మరని నాకు తెలుసు.. కానీ, మీపై ఎల్లప్పుడూ ఆయన ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా. మీరు ఇలానే ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలి. ఇలానే అద్భుతాలు సృష్టిస్తుండాలి. మరెన్నో పుట్టిన రోజులు చేసుకోవాలి. మీ కలలన్నీ నిజమవ్వాలి. లవ్ యూ నాన్న' అంటూ కమల్‌పై తనకున్న ప్రేమను శ్రుతి హాసన్ తెలిపారు. కమల్ హాసన్ పుట్టినరోజును పురస్కరించుకొని నిర్మాణసంస్థలు కూడా విషెస్ తెలుపుతున్నాయి. ఆయన సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్ పంచుకున్నాయి. ప్రస్తుతం కమల్ హాసన్ 'థగ్ లైఫ్'లో నటిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో వచ్చే ఏడాది జూన్ 5న ఇది విడుదల కానుంది. ఈవిషయాన్ని తెలుపుతూ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం అది సోషల్ మీడియాలో షేర్ అవుతోంది.

# టాలీవుడ్ బంగారం.. నిహారిక

## -దర్శకుడు హరీశ్ నాగరాజు

వర్ధన్ గుర్రాల, హమరేశ్, శాంతి తివారి, నిత్యశ్రీ ముఖ్య పాత్రల్లో రూపుదిద్దుకుంటున్న చిత్రం 'ట్రెండింగ్ లవ్' (ఈ మూవీ ఫస్ట్ లుక్‌ను ప్రముఖ నటి, నిర్మాత కొణిదెల నిహారికగురువారం విడుదల చేసింది. వర్ధన్ గుర్రాల, హమరేశ్, శాంతి తివారి, నిత్యశ్రీలు ముఖ్య పాత్రల్లో నటించగా వెల్‌నోన్ షార్ట్‌ఫిలిమ్ మేకర్ హరీశ్ నాగరాజు దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న చిత్రం 'ట్రెండింగ్ లవ్' . దొరకునా ఇటువంటి ప్రేమ ట్యాగ్‌లైన్. తన్వీ ప్రొడక్షన్స్, ఆర్‌డిజి ప్రొడక్షన్స్ పతాకాలపై సంయుక్తంగా నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి సోనుగుప్తా, రూపేశ్ డి గోయల్ నిర్మాతలు. 'ట్రెండింగ్‌లవ్' చిత్రం ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ నటి, నిర్మాత కొణిదెల నిహారిక విడుదల చేసింది. ఈ సందర్భంగా నిహారిక మాట్లాడుతూ.. 'ట్రెండింగ్‌లవ్' దర్శకుడు హరీశ్‌తో నేను గతంలో యూట్యూబ్ షార్ట్ ఫిలింలో పనిచేశాను. ఎంతో టాలెంట్ ఉన్న దర్శకుడు. ఈ సినిమా టైటిల్ సమాజంలో ఉన్న కరెంట్ సిట్యూవేషన్‌ను ఎలివేట్ చేసేలా ఉంది. సినిమాలోని కొన్ని కట్స్ చూశాను. చాలా బావున్నాయి. ఈ టీమ్ అందరికి చక్కని విజయం దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. దర్శకుడు హరీశ్ నాగరాజు మాట్లాడుతూ.. నేను ఒక్క మెసేజ్ పెట్టి మా సినిమా ఫస్ట్‌లుక్‌ను మీ చేతుల మీదుగా రిలీజ్ చేయండని అడగ్గానే మాటీమ్‌ని ఎంకరేజ్ చేయటానికి ముందుకొచ్చారు నిహారిక . టాలెంట్ ఉన్న ఎంతోమందికి కేరాఫ్ అడ్రస్‌గా పింక్ ఎలిఫెంట్ సంస్థ మారింది. అందుకే ఆమెను నేను టాలీవుడ్ బంగారం అంటుంటాను. మా సినిమాలో నటించిన నటులందరికి ఎంతో మంచి పేరు వస్తుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు సోనుగుప్తా, రూపేశ్ డి గోయల్‌లతో పాల్గొన్నారు. మధుర ఆడియో ఈ చిత్ర ఆడియో హక్కులను సొంతం చేసుకుంది.



ప్రజాభూమి

# పాకిస్తాన్‌కు వస్తారా? లేదా? ఏదో ఒకటి చెప్పండి!




ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆడేందుకు టీమిండియా పాకిస్తాన్‌కు వెలు_తుందా? లేదా? అన్న అంశంపై వచ్చే వారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ భారత జట్టు దాయాది దేశానికి వెళ్లకుంటే.. ఏం చేయాలన్న విషయంపై కూడా అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పాక్ పర్యటన విషయంలో తమ వైఖరి ఏమిటో చెప్పాలంటూ ఐసీసీతో పాటు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) కూడా బీసీసీఐ నుంచి రాతపూర్వక సమాధానం కోరినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

### భద్రతా కారణాల దృష్ట్యా

కాగా 2008 తర్వాత భారత క్రికెట్ జట్టు ఇంత వరకు ఒక్కసారి కూడా పాకిస్తాన్ పర్యటనకు వెళ్లలేదు. భద్రతా కారణాల దృష్ట్యా తమ ఆటగాళ్లను అక్కడికి పంపేందుకు బీసీసీఐ నిరాకరిస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే చిరకాల ప్రత్యర్థుల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు నిలిచిపోగా.. మెగా టోర్నీల్లో మాత్రం దాయాదులు ముఖాముఖి తలపడుతుంటే చూసే భాగ్యం అభిమానులకు కలుగుతోంది.

### అప్పుడు శ్రీలంకలో..


అయితే, ఆసియా వన్డే కప్-2023 హక్కులను పాకిస్తాన్ దక్కించుకోగా.. బీసీసీఐ మాత్రం రోహిత్ సేనను అక్కడికి పంపలేదు. తమ మ్యాచ్‌లను తటస్థ వేదికపై నిర్వహించాలని కోరగా.. ఆసియా క్రికెట్ మండలి అందుకు అంగీకరించింది. దీంతో టీమిండియా మ్యాచ్‌లు శ్రీలంకలో జరిగాయి. ఆ తర్వాత వన్డే వరల్డ్‌కప్-2023 భారత్‌లో జరుగగా.. పాక్ జట్టు ఇక్కడికి వచ్చింది. ఈ మెగా ఈవెంట్లో ఘోర ఓటమితో కనీసం సెమీస్ చేరకుండానే నిష్క్రమించింది. ఇదిలా ఉంటే.. ఈసారి చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులు తమవే గనుక.. టీమిండియా తమ దేశానికి రావాలని పీసీబీ కోరుతోంది. అయితే, బీసీసీఐ నేరుగా ఈ విషయాన్ని ఖండించలేదు.

### రాతపూర్వక సమాధానం ఇవ్వండి

అయితే, వచ్చే ఏడాది జరుగనున్న ఈ టోర్నీకి సిద్ధమవుతున్న పీసీబీ.. టీమిండియా తమ దేశానికి వస్తుందో? రాదో అన్న అంశంపై రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలని బీసీసీఐని కోరినట్లు తెలుస్తోంది. ఐసీసీ సైతం ఈ విషయం గురించి బీసీసీఐని అడిగిందని.. ఒకవేళ భారత బోర్డు నుంచి సమాధానం రాకపోతే వచ్చే వారం చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను విడుదల చేస్తామని చెప్పినట్లు పాక్ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

## ధ్రువ్ జురెల్ సూపర్ ఇన్నింగ్స్

**యంగ్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ మరోమారు సత్తా చాటాడు. తన బ్యాట్ పవర్ ఏంటో చూపించాడు. కంగారూ బౌలర్లతో ఆటాడుకున్నాడు. వాళ్ల సహనానికి పరీక్ష పెట్టాడు. ఆసీస్‌కు పోయించిన జురెల్.. సోల్జర్ కొడుకు కదా ఆ మాత్రం ఉంటది**



న్యూజిలాండ్ సిరీస్ ఓటమితో తీవ్ర ఒత్తిడిలో ఉన్న టీమిండియా.. తదుపరి జరిగే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఎలా ఆడుతుందనేది ఆసక్తికరంగా మారింది. బౌలింగ్ బాగానే ఉన్నా బ్యాటింగ్ విభాగంలోని లోపాలు టీమ్‌ను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ఈ తరుణంలో జట్టుకో గుడ్ న్యూస్. యంగ్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ సూపర్బ్ ఇన్నింగ్స్‌తో ఫామ్‌ను ...ందుకున్నాడు. ఆసీస్ సిరీస్ కోసం కాస్త ముందుగానే ...గారూ గడ్డకు చేరుకున్న యువ ఆటగాడు.. మెల్‌బోర్న్ ...ట్ గ్రౌండ్‌లో బ్యాట్‌తో చెలరేగిపోయాడు. ఆస్ట్రేలియా ఏ-...రత్ ఏ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో జురెల్ జూలు ...ల్చాడు.

### బౌలర్ల సహనానికి పరీక్ష

...సీస్ ఏతో మ్యాచ్‌లో భారత్‌కు సరైన స్టార్ట్ దొరకలేదు. ...నర్లు అభిమన్యు ఈశ్వరన్ (0), కేఎల్ రాహుల్ (4) సహా ...పార్డర్, మిడిలార్డర్ బ్యాటర్లు ఫెయిల్ అయ్యారు. సాయి ...దర్శన్ (0), కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (4) తక్కువ స్కోర్లకే ...దిరిగారు. దీంతో జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ ...యంలో క్రీజులోకి వచ్చిన జురెల్ సూపర్బ్ ఇన్నింగ్స్ ...డు. ఆర్మీ హవల్దార్ కొడుకైన ఈ యంగ్ బ్యాటర్ తండ్రి ...ర్తితో ఫైటింగ్ నాక్ ఆడాడు. సాలిడ్ డిఫెన్స్ టెక్నిక్‌తో ...గారూ బౌలర్ల సహనానికి పరీక్ష పెట్టాడు. మరో యంగ్‌స్టర్ ...దత్ పడిక్కల్ (26)తో కలిసి ఒక్కో పరుగును స్కోరు బోర్డు ...కు చేరుస్తూ పోయాడు.

పడిక్కల్ ఔట్ అయినా జురెల్ మాత్రం ఆఖరి వరకు క్రీజులో నిలబడ్డాడు. తొమ్మిదో వికెట్‌గా అతడు వెనుదిరిగాడు. మొత్తంగా 186 బంతులు ఎదుర్కొన్న ఈ టాలెంటెడ్ బ్యాటర్.. 6 బౌండరీలు, 2 సిక్సుల సాయంతో 80 పరుగులు చేశాడు. వికెట్లు పడుతుండటంతో బిగ్ షాట్స్ కంటే డిఫెన్స్, స్ట్రైక్ రొటేషన్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు జురెల్.

## హర్యానాదే ఆల్‌రౌండ్ షో

ప్రో కబడ్డీ లీగ్(పీకేఎల్)లో మ్యాచ్‌లను రసవత్తరంగా సాగుతున్నాయి. పాయింట్ పాయింట్‌కు ప్లేయర్లు కసికొద్ది తలపడుతున్నారు. గురువారం గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో హర్యానా స్టీలర్స్ 35-22తో గుజరాత్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటిన హర్యానా తరఫున వినయ్(9), మహమ్మద్ రెజా(6),సంజయ్(4) అదరగొట్టారు. వినయ్ రైడింగ్‌లో విజృంభిస్తే..రెజా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. మరోవైపు గుమన్‌సింగ్(11) ఒంటరిపోరాటం గుజరాత్‌ను గెలిపించలేకపోయింది. ఈ విజయంతో హర్యానా 21 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకోగా, గుజరాత్ జెయింట్స్(7) ఆఖరి స్థానానికి పరిమితమైంది.ప్రో కబడ్డీ లీగ్‌లో ఓటములతో ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న హర్యానా స్టీలర్స్, గుజరాత్ జెయింట్స్ జట్ల మధ్య పోరు ఆసక్తికరంగా సాగింది. లీగ్‌లో ముందంజ వేయాలంటే కచ్చితంగా గెలువాల్సిన పరిస్థితుల మధ్య బరిలోకి దిగిన రెండు జట్లు అద్భుతంగా పోరాడుతున్నాయి. ఇప్పటికే వరుస ఓటములతో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన గుజరాత్‌పై హర్యానా ఒకింత ఆధిపత్యం ప్రదర్శించింది.



మ్యాచ్ 19వ నిమిషంలో రోహిత్, నీరజ్, బాలాజీని ఔట్ చేయడం ద్వారా హర్యానాకు వినయ్ ఒకే రైడ్‌లో మూడు పాయింట్లు తీసుకొచ్చాడు. ఓవైపు హర్యానాకు వినయ్ వరుస రైడ్లలో పాయింట్లు తీసుకొస్తే..మరోవైపు గుజరాత్ తరఫున గుమన్‌సింగ్ పాయింట్లు అందించాడు. అయితే 16వ నిమిషంలో రైడ్‌కు వెళ్లిన వినయ్‌ను గుమన్‌సింగ్ సూపర్ ట్యాకిల్‌తో కట్టడి చేశాడు. ఈ క్రమంలో మరింత పట్టు బిగించిన స్టీలర్స్ వరుస రైడ్లతో గుజరాత్‌ను ఒత్తిడిలోకి నెట్టింది. డూ ఆర్ డై రైడ్‌కు వచ్చిన నీరజ్‌కుమార్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఆ మరుసటి నిమిషంలో రైడ్‌కు వచ్చిన నవీన్..జితేందర్‌యాదవ్‌ను ఔట్ చేయడంతో 10వ నిమిషంలో గుజరాత్ ఆలౌటైంది.

### సౌతాఫ్రికాతో తొలి టీ20..

## భారత ప్లేయింగ్ ఎలెవన్

**న్యూజిలాండ్ సిరీస్ ఓటమి నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న టీమిండియా మరో సిరీస్‌కు రెడీ అయిపోయింది. కుర్రాళ్లతో నిండిన భారత జట్టు.. బలమైన సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌లో తలపడనుంది. నాలుగు టీ20ల ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్ శుక్రవారం కింగ్స్‌మీడ్‌లో మొదలుకానుంది. ఫస్ట్ మ్యాచ్‌లో బోణీ కొట్టి సిరీస్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లాలని ఇరు జట్లు భావిస్తున్నాయి. పొట్టి ప్రపంచ కప్-2024 ఫైనల్ ఓటమికి రివేంజ్ తీర్చుకోవాలని ప్రొటీస్ అనుకుంటోంది. ఈ నేపథ్యంలో తొలి మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుందో ఇప్పుడు చూద్దాం.**




సౌతాఫ్రికాతో సిరీస్‌లో భారత్ కూడా బలమైన జట్టుతోనే బరిలోకి దిగుతోంది. యువకులు, అనుభవజ్ఞులతో స్ట్రాంగ్ టీమ్‌ను సెట్ చేసింది. ఈ జట్టును సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా ముందుండి నడిపించనున్నాడు. రేపటి మ్యాచ్‌లో యంగ్ గన్ అభిషేక్ శర్మకు తోడుగా స్టార్ కీపర్ సంజూ శాంసన్ మరో ఓపెనర్‌గా బరిలోకి దిగడం ఖాయం. ఆ తర్వాత సారథి సూర్య, హైదరాబాదీ తిలక్ వర్మ బ్యాటింగ్‌కు దిగుతారు. సీనియర్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మిడిలార్డర్ భారాన్ని మోయనున్నాడు. అతడితో పాటు చిచ్చరపిడుగు రింకూ సింగ్ కూడా ఓ చేయి వేస్తే జట్టుకు ఢోకా ఉండదు. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్ పటేల్ ఎలాగూ టీమ్‌లో ఉంటాడు.

### బౌలింగ్ కూడా బలంగానే..

అక్షర్ టీమ్‌లో ఉంటే బ్యాటింగ్ డెప్త్ కూడా పెరుగుతుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తి ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉండటం పక్కాగా కనిపిస్తోంది. ఇంక అర్ష్‌దీప్ సింగ్‌తో కలసి ఆవేశ్ ఖాన్, యశ్ దయాల్ పేస్ బాధ్యతల్ని పంచుకునే అవకాశం ఉంది. మొత్తంగా జట్టు అన్ని విభాగాల్లోనూ బలమైన ఆటగాళ్లతో బరిలోకి దిగనుందని తెలుస్తోంది. దీంతో సౌతాఫ్రికాకు దబిడిదిబిడే అని చెప్పొచ్చు.

### భారత జట్టు (అంచనా):

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, ఆవేశ్ ఖాన్, యశ్ దయాల్.

## రెండోసారి తండ్రి కాబోతున్న రోహిత్!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియాతో తొలి టెస్టుకు దూరం కానున్నట్లు గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, అందుకు గల కారణమేమిటన్నది ఇంత వరకు స్పష్టం కాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఆసక్తికర అంశం తెరమీదకు వచ్చింది. పితృత్వ సెలవుల కారణంగానే హిట్‌మ్యాన్ ఆసీస్‌తో ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు సమాచారం.

అవును.. రోహిత్ శర్మ రెండోసారి తండ్రి కాబోతున్నాడట. అతడి భార్య రితికా సజ్దే త్వరలోనే తమ రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు తెలుస్తోంది. మాజీ క్రికెటర్ అభినవ్ ముకుంద్ జియో సినిమాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ధ్రువీకరించాడు. పెటర్నిటీ లీవ్‌లో ఉన్నందు వల్లే రోహిత్ కాస్త ఆలస్యంగా ఆస్ట్రేలియాకు చేరుకోనున్నట్లు వెల్లడించాడు.






## మహిళల ఐపీఎల్ 2025 రిటెన్షన్ జాబితా..!

**మహిళల ఐపీఎల్ 2025 సీజన్ వేలానికి ముందు ఐదు ఫ్రాంచైజీలు (ఆర్సీబీ, ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్జ్) తమ రిటెన్షన్ జాబితాలను ఇవాళ (నవంబర్ 7) విడుదల చేశాయి. ఒక్కో ఫ్రాంచైజీ గరిష్ఠంగా 18 మంది ప్లేయర్లను ఎంపిక చేసుకోవచ్చు. ఇందులో ఆరుగురు విదేశీ ప్లేయర్స్‌కు అవకాశం ఉంటుంది.**

ఏ ఫ్రాంచైజీ ఎవరిని రీటైన్ చేసుకుంది, ఎవరిని వేలానికి విడిచిపెట్టింది..?

**ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసుకున్న ప్లేయర్స్ వీళ్లే..**

మెగ్ లాన్నింగ్ (కెప్టెన్), షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగెజ్, తానియా భాటియా, అలైస్ క్యాప్సీ, అన్నాబెల్ సదర్‌ల్యాండ్, మారిజన్ కాప్, రాధా యాదవ్, శిఖా పాండే, అరుంధతి రెడ్డి, జెస్ జొనాస్సెన్, టైటాస్ సాధు, మిన్నూ మణి, స్నేహ దీప్తి

**ఢిల్లీ క్యాపిటల్స్ రిలీజ్ చేసిన ప్లేయర్స్ వీళ్లే..**

లారా హ్యారిస్, అశ్వని కుమారి, పూనమ్ యాదవ్, అపర్ణ మొండల్

**ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకున్న ప్లేయర్స్ వీళ్లే..**

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), యస్తికా భాటియా, అమెలియా కెర్, క్లో ట్రైరాన్, హేలీ మాథ్యూస్, జింటిమణి కలిత, నాట్ సీవర్ బ్రంట్, పూజా వస్త్రాకర్, సంజీవన్ సంజనా, షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాఖీ, అమన్‌జోత్ కౌర్, అమన్‌దీప్ కౌర్, కీర్తన

**ముంబై ఇండియన్స్ వదిలేసిన ప్లేయర్స్ వీళ్లే..**

ప్రియాంక బాలా, హుమైరా ఖాజీ, ఫాతిమా జాఫర్, ఇసబెల్ వాంగ్

ఆర్సీబీ రిటైన్ చేసుకున్న ఆటగాళ్లు వీళ్లే..

స్మృతి మంధన (కెప్టెన్), సబ్బినేని మేఘన, రిచా ఘోష్, ఎల్లిస్ పెర్రీ, జార్జియా వేర్హమ్, శ్రేయాంక పాటిల్, ఆశా శోభన, సోఫీ డివైన్, రేణుకా సింగ్, సోఫీ మోలినెక్స్, ఏక్తా బిస్త్, కేట్ క్రాస్, కనిక అహుజా, డానీ వాట్ (యూపీ నుంచి ట్రేడింగ్)

**ఆర్సీబీ వదిలేసిన ఆటగాళ్లు..**

దిషా కసత్, ఇంద్రాణి రాయ్, నదినే డి క్లె ర్క్, శుభ సతీశ్, శ్రద్ధా పోకార్కర్, సిమ్రన్ బహదూర్

**యూపీ వారియర్జ్ రీటైన్ చేసుకున్న ప్లేయర్స్ వీళ్లే..**

అలైసా హీలీ (కెప్టెన్), కిరణ్ నవ్‌గిరే, శ్వేతా సెహ్రావత్, దీప్తి శర్మ, చమారీ ఆటపట్టు, గ్రేస్ హ్యారిస్, సోఫీ ఎక్లెస్టోన్, తహిల మెక్‌గ్రాత్, రాజేశ్వరి గైక్వాడ్, సైమ... ఠాకోర్, అంజలి సర్వని, గౌహెర్ సుల్తానా, పూనమ్ ఖెమ్నార్, ఉమా ఛెత్రీ, వ్రింద దినే...

**యూపీ వారియర్జ్ వదిలేసిన ప్లేయర్స్ వీళ్లే..**

లారెన్ బెల్, పర్షవీ చోప్రా, లక్ష్మీ యాద... ఎస్ యశశ్రీ

**గుజరాత్ జెయింట్స్ రిటైన్ చేసుకున్న ప్లేయర్స్ వీళ్లే**

బెత్ మూనీ (కెప్టెన్), ఆష్లే గార్డ్‌నర్, లా... వోల్వార్ట్, దయాలన్ హేమలత, తనూజా కన్వర్, షబ్నిమ్ షకీల్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్, ప్రియా మిశ్రా, మన్నత్ కశ్యప్, మేఘన సి...

**గుజరాత్ జెయింట్స్ వదిలేసిన ప్లేయర్స్ జాబితా**

స్నేహ్ రాణా, కేథరీన్ బ్రైస్, త్రిష పూజి... వేద కృష్ణమూర్తి, తరన్నుమ్ పఠాన్, లియా తహుహు